జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శనివారం 10 మే 2025 | సంపుటి : 15 | సంచిక : 241 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528




# 'ఆకాశ్' క్షిపణి

## పాకిస్థాన్‌పై ఉరుమై.. భారత ఆర్మీకి తురుపై..

పాకిస్థాన్ డ్రోన్ దాడులను తిప్పికొట్టడంలో ఆకాశ్ క్షిపణి వ్యవస్థదే కీలక పాత్ర!

డ్రోన్స్‌తో చేస్తున్న దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతోంది.

ఆకాశ్‌ను సమర్థవంతంగా ఉపయోగించిన భారత్.. పెద్ద ఎత్తున ఆకాశ్ మిసైల్స్ మోహరింపు

## తప్పుడు ప్రచారాల్లో పాక్ ఆరితేరింది




- పాకిస్థాన్‌లోని నాలుగు గగనతల రక్షణ వ్యవస్థలపై దాడులు చేశా
- ఒక ఏడీ రాడార్ వ్యవస్థను ధ్వంసం చేసినట్లు భారత్ వెల్లడి
- పాక్ తన దుశ్చర్యలను అంగీకరించే బదులు.. భారత్‌పై దుష్ప్రచారం చేస్తోంది

## భారత్ దాడులతో పాక్ బెంబేలు

తెహ్రిక్ఇ-తాలిబన్ దాడుల్లో 20 మంది పాక్ సైనికులు హతం

షెహబాజ్ పిరికిపంద అంటూ పాక్ ఎంపీలు ఆగ్రహం

పార్లమెంటులో మాట్లాడుతూ కన్నీళ్లు పెట్టుకున్నఅధికార పార్టీ ఎంపీ



2

## జమ్మూ కాశ్మీర్‌లో తెలుగు జవాన్ మురళీ నాయక్ వీరమరణం

పాక్ కాల్పుల్లో మృతి చెందిన జవాన్ మురళీ నాయక్

మురళీ నాయక్ స్వస్థలం సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండా

కల్లితండాకు మురళీ నాయక్ పార్థివదేహం

## అమల్లోకి పౌర రక్షణ చట్టం



- అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో పౌర రక్షణ చర్యలను పెంచాలని ఉత్తర్వులు
- అత్యవసర సేకరణ కోసం పౌర రక్షణ నియమాల కింద అత్యవసర అధికారాలను ఉపయోగించాలి
- భారత భూభాగాన్ని రక్షించడానికి అవసరమైన చర్యలను నిర్వహించడానికి అవకాశం కల్పిస్తుంది



## తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయి

- భారత్-పాక్ ఉద్రిక్తతలు.. నిత్యావసర నిల్వలపై కేంద్రం కీలక ప్రకటన!
- దేశంలో కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల కొరత లేదు
- కేంద్రం ప్రజలకు హామీ ఇచ్చింది.
- అన్ని నగరాల్లో ఈ వస్తువుల సరఫరాను స్థిరంగా ఉంచడానికి ప్రయత్నిస్తున్నాం


# హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తయితే ప్రతి ఎకరాకు సాగునీరు

- జూలై 10న నీరు విడుదల చేస్తాం
- పనుల పూర్తికి రూ. 3,873 కోట్లు ఖర్చు
- గత పాలకుల నిర్లక్ష్యంతో హంద్రీనీవా ప్రశ్నార్థకం
- కూటమి ప్రభుత్వం వచ్చాక శరవేగంగా పనులు
- హంద్రీనీవా సుజల స్రవంతి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించినలో సీఎం



**ఉరవకొండ**

హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పనులు పూర్తయితే ప్రతి ఎకరాకూ సాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం చాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనులను శుక్రవారం సీఎం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. జూలై 10న హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా నీటిని విడుదల చేస్తాం. ప్రాజెక్టులో ఫేజ్ %-% 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. - మిగతా3లో



## ఆర్మీ చీఫ్‌కు కేంద్రం స్పెషల్ రైట్స్

- అవసరమైతే వారిని కూడా రంగంలోకి!!
- ఆర్మీ చీఫ్‌కు కేంద్రం అధికారాలు
- అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని పిలిపించండని సూచనలు

# వారి కోసం దేశమంతా ప్రార్థించే సమయమిది

భారత సైన్యానికి రక్షణగా పవన్ కల్యాణ్ ప్రత్యేక పూజలు

నరేంద్ర మోదీకి దైవ బలం, ఆశీస్సులు ఉండేలా భగవంతుడిని ప్రార్థించాలని

శత్రు సేనలను కట్టడి చేసి, దేశాన్ని కాపాడే గొప్ప శక్తిసామర్థ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం మన త్రివిధ దళాలకు మెండుగా ఉన్నాయి



**అమరావతి**

పాకిస్థాన్ మీద భారత బలగాలు చేస్తున్న ఆపరేషన్ సిందూర్ ధర్మ యుద్ధానికి ప్రతి ఒక్కరి నైతిక మద్దతు అవసరమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. శత్రు మూకలపై పోరాడుతున్న సైన్యానికి, దేశానికి నాయకత్వం వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దైవ బలం, ఆశీస్సులు ఉండేలా - మిగతా3లో

# 'ఆకాశ్' క్షిపణి



ఎల్‌ఓసీ వెంబడి కొద్ది రోజులుగా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న దాయాది దేశం పాకిస్థాన్‌కు భారత్ చుక్కలు చూపిస్తోంది. తమ అమ్ములపొదిలోని ఆయుధాలతో చెక్ పెడుతోంది. డ్రోన్స్‌తో చేస్తున్న దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతోంది. అయితే వాటిలో ఆకాశ్ క్షిపణి వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. పాక్ డ్రోన్లను ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించినంత పని చేస్తుంది మన మేడ్ ఇన్ ఇండియా ఆకాశ్ క్షిపణి వ్యవస్థ.

**ఆకాశ్‌ను సమర్థవంతంగా ఉపయోగించిన భారత్**

ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి వాయు రక్షణ వ్యవస్థ ఆకాశ్ పాక్ డ్రోన్ దాడులను అడ్డుకోవడంలో కీలకంగా నిలిచిందని రక్షణ శాఖ అధికారులు తాజాగా తెలిపారు. "భారత లక్ష్యాలపై పాకిస్థాన్ చేసే డ్రోన్స్ దాడులను తిప్పికొట్టడంలో ఆకాశ్ గగనతల క్షిపణి వ్యవస్థను భారత సాయుధ దళాలు సమర్థవంతంగా ఉపయోగిస్తున్నాయి. భారత సైన్యం, వాయుసేన రెండు కూడా పాక్ సరిహద్దు వెంబడి ఆ క్షిపణి వ్యవస్థను కలిగి ఉన్నాయి" అని రక్షణ శాఖ అధికారులు చెప్పారు.

**ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఒక మైలురాయి**

స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఆకాశ్ క్షిపణి వ్యవస్థ, భూమి మీద నుంచి నేరుగా బహుళ లక్ష్యాలను మీడియం రేంజ్‌లో ఛేదించగలదు. రియల్ టైమ్ దాడులను కూడా వెంటనే గుర్తించి ప్రత్యర్థి ఎత్తులను ఆకాశ్ మిస్సైల్ సమర్ధవంతంగా తిప్పికొట్టే సత్తా కలిగి ఉంది. అయితే ఆకాశ్ క్షిపణి వ్యవస్థ, భారత రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఒక మైలురాయిగా నిలుస్తోంది.

**పెద్ద ఎత్తున ఆకాశ్ మిసైల్స్ మోహరింపు**

దీంతో సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తక్షణమే స్పందించి, శత్రువుల ప్రయత్నాలను విఫలం చేసేందుకు ఆకాశ్ క్షిపణి వ్యవస్థ నిరంతరం సన్నద్ధంగా ఉందని అధికార వర్గాలు తెలిపాయి. ఆకాశ్ మిస్సైల్స్‌ను సమస్యాత్మక ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మోహరించినట్లు చెప్పాయి. వాటితో భారత సైన్యం 50కి పైగా పాకిస్థాన్? డ్రోన్‌లను కూల్చివేసిందని వెల్లడించాయి. అయితే ఆకాశ్ క్షిపణి ఒకేసారి ఒకటికి మించి దూసుకొచ్చే మిస్సైళ్లు గానీ, డ్రోన్లను గానీ నేలకూల్చగలుగుతుంది. రియల్- టైమ్ మల్టీ సెన్సార్డ్ డేటా ప్రాసెసింగ్, దాడి తీవ్రతను అంచనా వేయగలదు. ఏ దిశ నుంచి దాడులు సంభవించినా ఒకేసారి చేధించగలదు. డ్రోన్లను చిత్తుచేయడంలో ఆకాశ్ వందశాతం స్ట్రైక్ రేట్ అందుకునే అవకాశాలు ఉన్నాయి.

'ఆకాశ్' క్షిపణి ఫీచర్లు
రేంజ్- 25-30 కి.మీ , 70 కి.మీ వరకు
కవరేజ్- 30 మీ నుంచి 20 కి.మీ
స్పీడ్- సూపర్‌సోనిక్
వార్‌హెడ్- సుమారు 60 కిలోల బరువు
గైడెన్స్ సిస్టమ్- దశలవారీగా కమాండ్ గైడెన్స్
రాడార్- రాజేంద్ర రాడార్ (లక్ష్య సాధన, కోసం)
లాంచ్ ప్లాట్‌ఫామ్- మొబైల్ లాంచర్లు (ట్రక్ లేదా వాహనాలు)
టార్గెట్- డ్రోన్లు, ఫైటర్ జెట్‌లు, హెలికాప్టర్లు, క్రూయిజ్ క్షిపణులు

# జమ్మూ కాశ్మీర్‌లో తెలుగు జవాన్ మురళీ నాయక్ వీరమరణం

**శ్రీనగర్ :** జమ్మూకశ్మీర్‌లో పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో తెలుగు జవాన్ మురళీ నాయక్ అమరుడయ్యారు. వీర జవాన్ స్వస్థలం ఆంధ్రప్రదేశ్ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండా. మే 10 శనివారం వీరజవాన్ పార్థివదేహం స్వగ్రామానికి చేరుకోనుంది. దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసనసభ నియోజకవర్గం, గోరంట్ల మండ లానికి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ కు నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా కేవలం ఉగ్రవాద స్థావరాలపై మాత్రమే దాడి చేశారు..పాక్ సైనికులకు కానీ, పాక్ పౌరులపై కానీ ఎలాంటి దాడి చేయలేదు. ఉగ్రవాదులకు తమకు సంబంధం లేదన్న పాకిస్తాన్ వక్రబుద్ధిని బయటపెట్టింది. ఉగ్రమూకపై భారత్ దాడి చేస్తే...తిరిగి వంకరబుద్ధి చూపిస్తూ భారత సరిహద్దు ప్రాంతాలపై క్షిపణి, డ్రోన్ దాడులకు పాల్పడుతోంది. ఈ క్రమంలో జమ్మూకశ్మీర్‌లో పాక్ జరిపిన దాడుల్లో తెలుగు జవాన్ వీర మరణం పొందారు. మృతిచెందిన జవాన్‌ను సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్‌గా గుర్తించారు. మే 08 గురువారం రాత్రి సరిహద్దు వెంబడి పాక్ కాల్పులు జరపగా మన సైన్యం కూడా దీటుగానే బదులిచ్చింది. ఈ ఎదురుకాల్పుల్లో మురళీ నాయక్ చనిపోయినట్టు సమాచారం. మే 10 శనివారం స్వగ్రామానికి వీర జవాన్ పార్థివ దేహం రానుంది. వీర జవాన్ మురళీ నాయక్ సోమందేపల్లి మండలం నాగినాయని చెరువుతండాలో పెరిగారు. సోమందేపల్లి విజ్ఞాన్ స్కూల్‌లో విద్యాభ్యాసం సాగింది. వీర జవాన్ మృతితో ఆయన కుటుంబం శోకసంద్రంలో ఉంది. యుద్ధభూమిలో కన్నుమూసిన మురళీనాయక్ శ్రీరాం నాయక్, జ్యోతీ బాయిల ఏకైక సంతానం





**14 మందిని చంపాడు**

మురళీ నాయక్ తండ్రి శ్రీరాం నాయక్ కొన్ని కీలక విషయాలను చెప్పారు. తన కుమారుడు చనిపోయేముందు పాకిస్థాన్ శత్రువులు దేశంలోకి అడుగుపెట్టకుండా అడ్డుకుని వీరమరణం పొందాడని తెలిపారు. 14మంది శత్రవుల్ని కాల్చి చంపినట్లు స్థానికులతో కలిసి వివరించారు. ఆయన మాటల్లోనే.. 'మురళీ నాయక్ రెండేళ్ల క్రితం ఉద్యోగంలో చేరాడు.. 2022 నవంబర్ 8న అగ్నివీర్ రిక్రూర్ట్‌మెంట్‌లో సెలక్ట్ అయ్యాక ఉద్యోగంలో చేరాడు.. నాలుగేళ్లు అగ్రిమెంట్ ఉంది.. మురళీనాయక్ 2026 నవంబర్‌లో ముగిసేది. ఇవాళ ఆర్మీవాళ్లు నా భార్యకు ఫోన్ చేశారు.. ఆమెకు హిందీ అర్థం కాలేదు. అప్పుడు మురళీ గురించి మాట్లాడుతున్నారని నాకు ఫోన్ తీసుకొచ్చి ఇచ్చింది. రాత్రి ఫైరింగ్ జరిగింది.. మురళీనాయక్ చనిపోయారని నాతో చెప్పారు. కాల్పుల జరిగిన సమయంలో 14మందిని మురళీనాయక్ చంపాడని.. వాళ్లను ఎటాక్ చేసిన తర్వాత వెనక్కు తిరిగి వస్తున్న సమయంలో మురళీని ఎటాక్ చేశారనో నాతో ఆర్మీ వాళ్లు అన్నారు. ఇటీవల మురళీనాయక్‌ను ఆర్మీ పంజాబ్ నుంచి జమ్మూ కాశ్మీర్‌కు తీసుకెళ్లింది' అని వివరించారు. 14మంది శత్రువుల్ని మట్టుబెట్టిన తర్వాత అక్కడ ఎవరూ లేరనుకుని వెనుదిరిగిన సమయంలో ఇదంతా జరిగిందని చెబుతున్నారు. మురళీ నాయక్ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, పవన్ కళ్యాణ్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మురళీ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శ్రీ మురళీ నాయక్ వీర మరణాన్ని జాతి మరచిపోదన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. 'ఆపరేషన్ సిందూర్ లో వీర మరణం పొందిన జవాన్ శ్రీ మురళీ నాయక్ గారి త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి వీర మరణం పొందిన భారత జవాన్ శ్రీ మురళీ నాయక్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. శ్రీ సత్యసాయి జిల్లా కల్లి తండాకు చెందిన ఈ యువ జవాన్ దేశ రక్షణకు అంకితమై, సమర భూమిలో అమరులయ్యారు. ఈ వీరుడి తల్లితండ్రులు శ్రీమతి జ్యోతి బాయి గారికి, శ్రీ శ్రీరామ్ నాయక్ గారికి, ఇతర కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వ అన్ని విధాలా ఆ కుటుంబానికి భరోసా ఇస్తుంది' అని ప్రకటన విడుదల చేశారు.మురళీ నాయక్ తల్లిదండ్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్‌లో పరామర్శించారు. దేశ రక్షణలో పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం, కల్లితండాకు చెందిన మురళినాయక్ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళీనాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరాం నాయక్‌లతో ఫోన్‌లో మాట్లాడి సీఎం వారిని పరామర్శించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. 25 ఏళ్ల వయసులోనే దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం తెలిపారు. వీరజవాన్ మురళీ తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిది అయినా.. ధైర్యంగా ఉండాలని ముఖ్యమంత్రి వారిని కోరారు.

# అమల్లోకి పౌర రక్షణ చట్టం

**న్యూఢిల్లీ :** పాకిస్తాన్‌తో ఉద్రిక్తతలు పెరుగుతూండటంతో భారత ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా 1968 పౌర రక్షణ చట్టం మరియు నియమాల ప్రకారం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో పౌర రక్షణ చర్యలను పెంచాలని ఉత్తర్వులు జారీ చేసింది. అత్యవసర సేకరణ కోసం పౌర రక్షణ నియమాల కింద అత్యవసర అధికారాలను ఉపయోగించాలని సూచించింది. ఈ మేరకు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు లేఖ వెళ్లింది. 1968 పౌర రక్షణ నియమాలలోని సెక్షన్ 11, ఇతర అంశాలతో పాటు శత్రు దాడి జరిగినప్పుడు కీలకమైన సేవల నిర్వహణను నిర్ధారించడానికి అవసరమైన చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తుంది. 1968లో భారత పార్లమెంటు ఆమోదించిన పౌర రక్షణ చట్టం శత్రు దాడులు లేదా విపత్తుల నుండి పౌరులు, ఆస్తులు, భారత భూభాగాన్ని రక్షించడానికి అవసరమైన చర్యలను నిర్వహించడానికి అవకాశం కల్పిస్తుంది. ఈ చట్టాన్ని మే 24, 1968న ఆమోదించారు. యుద్ధం, బాహ్య దాడి, అంతర్గత అశాంతి, ఇతర శత్రు దాడుల నుండి పౌరులు, ఆస్తులు, భారత భూభాగాన్ని రక్షించడం ఈ చట్టం ఉద్దేశం. బ్లాక్‌అవుట్ చర్యలు, ప్రమాదకర పదార్థాల నిల్వ మరియు ఉపయోగం. వైద్య సహాయం, ఆహార సరఫరా, ఇతర అవసరమైన సేవలు , స్థానిక అధికారులను రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం వంటివి ఉన్నాయి. పౌర రక్షణ కార్ప్స్ ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ఒక కంట్రోలర్ నియమిస్తుంది. దాడి సమయంలో లైట్లను నియంత్రించడం, అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి చర్యలు, జనాభాను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ఖాళీ చేయించిన వ్యక్తులకు ఆశ్రయం కల్పించడం., శిక్షణ , సన్నద్ధత కోసం అభ్యాసాలు నిర్వహిస్తారు. ఈ అభ్యాసాల సమయంలో ఆస్తి లేదా వ్యక్తుల కు నష్టం జరిగితే, పరిహారం చెల్లిస్తారు. ఈ రెగ్యులేషన్లు కార్ప్స్ సభ్యుల నియామకం, శిక్షణ, విధులను నిర్దేశిస్తాయి. సైనిక బలగాలు, పోలీసు, లేదా ఇతర నిర్దిష్ట సేవలలో లేని వ్యక్తులు సాధారణంగా అర్హులు అవుతున్నారు. ఈనీతీఏ ం ద్వారా దరఖాస్తు చేయాలి. నమోదు సమయంలో ప్రమాణం చేయాలి. విధి నిర్వహణ సమయంలో గాయాలు లేదా ఆస్తి నష్టం జరిగితే, నిర్ణీత పరిహారం చెల్లించబడు తుంది. సభ్యులు కనీసం రెండు వారాల నోటీసుతో రాజీనామా చేయవచ్చు. 1960లలో భారత దేశం బాహ్య దాడుల , అంతర్గత అశాంతుల నేపథ్యంలో, పౌర రక్షణ చర్యలను బలోపేతం చేయడానికి ఈ చట్టం తెచ్చారు. 1970లలో, ఈ చట్టం పౌరులను సమీకరించడంలో విజయవంతమయింది. కార్ప్స్ సభ్యులకు విధి సమయంలో గాయాలు లేదా నష్టం జరిగితే, నిర్దిష్ట నిబంధనల ప్రకారం పరిహారం ఇస్తారు. అయితే చట్ట ఉల్లంఘనకు 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానా విధిస్తారు.

# తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయి

**ఇంటర్నెట్ డెస్క్:** భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశ ప్రజల భద్రత కోసం భారత ప్రభుత్వం పలు కీలక చర్యలు తీసుకుంటోంది. ఎటువంటి పరిస్థితులు వచ్చినప్పటికీ.. దేశంలో కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల కొరత లేదని.. తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని హామీ ఇచ్చింది. పప్పుధాన్యాలు, కూరగాయలు వంటి కీలకమైన ఆహార పదార్థాల ధరలు నియంత్రణలో ఉండేలా నిశితంగా పరిశీలిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అన్ని నగరాల్లో ఈ వస్తువుల సరఫరాను స్థిరంగా ఉంచడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపాయి. ఈ విషయంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్ర ఆహార కార్యదర్శులు, ఇతర కీలక వాటాదారులతో సమావేశాలు నిర్వహిస్తోందని అధికారులు తెలిపారు. నిత్యావసరాల ధరలు పెంచడం, నిల్వలను దాచడం వంటివి నివారించడానికి వ్యాపారులు, సరఫరాదారులపై నిఘా ఉంచాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు.

**నిత్యావసర సరకుల నిల్వపై చండీగఢ్‌లో నిషేధం**

భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న సమయంలో సరిహద్దు జిల్లాల పట్ల కేంద్రం మరింత శ్రద్ధ వహిస్తోంది. ఇందులో భాగంగా చండీగఢ్‌లో నిత్యావసర సరకుల నిల్వపై అధికారులు నిషేధం విధించారు. వ్యాపారులందరూ తమ వద్ద ఉన్న నిల్వల సమాచారాన్ని మూడు రోజుల్లోపు ఆహార, సరఫరాల శాఖకు తెలియజేయాలి ఆదేశాలు జారీ చేశారు. దేశంలో ఉద్రిక్తతలు నెలకొంటున్న సమయంలో ఇదే అదునుగా భావించి కొందరు వ్యాపారులు, సంస్థలు పెట్రోల్, డీజిల్ సహా ఇతర నిత్యావసర వస్తువులను అక్రమంగా నిల్వ చేస్తున్నట్లు సమాచారం అందడంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొన్నారు. సరిహద్దు రాష్ట్రాల ప్రజలు పెద్ద మొత్తంలో నిత్యావసర వస్తువులను నిల్వ చేసుకుంటుండడంపై పంజాబ్ సీఎం భగవంత్ మాన్ స్పందించారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రశాంతంగా ఉండాలని సూచించారు. దేశంలో సరిపడా నిత్యావసరాల లభ్యత ఉందని.. అక్రమ నిల్వలు చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

## దెబ్బ మీద దెబ్బ.. భారత్ దాడులతో పాక్ బెంబేలు

పాకిస్థాన్‌కు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఒక్క పక్క భారత ఆర్మీదాడులతో పాక్ బెంబేలెత్తిపోతుండగా.. మరో పక్క బీఎల్ఏ దాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. తెహ్రీక్ఇ-తాలిబన్ దాడుల్లో 20 మంది పాక్ సైనికులు హతమయ్యారు. ఇదిలా ఉండగా, పాక్ ప్రధానిని ఆ దేశ ఎంపీలు టార్గెట్ చేశారు. పాక్ పార్లమెంట్ సాక్షిగా ప్రధాని షెహబాజ్‌పై విమర్శలు గుప్పించారు. షెహబాజ్ పిరికిపంద అంటూ పాక్ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారత సైన్యం దాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న పాకిస్తాన్‌లో సామాన్యులతో పాటు చట్టసభల సభ్యులు కూడా బెంబేలెత్తిపోతున్నారు. సైనిక రిటైర్డ్ మేజర్, సీనియర్ ఎంపీ అయిన తాహిర్ ఇక్బాల్ ఆ దేశ పార్లమెంటులోనే ఏకంగా ఏడ్చేశారు. అధికార పార్టీ ఎంపీ అయిన ఇక్బాల్.. పార్లమెంటులో మాట్లాడుతూ కన్నీళ్లు పెట్టుకున్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా, ఇస్లామాబాద్‌లోని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ ఇంటి సమీపంలో భారత్ దాడులకు దిగింది. దీంతో తన నివాసం నుంచి పాక్ ప్రధాని పరారైనట్లు సమాచారం. హెచ్‌క్యూ-9పీ, హెచ్‌క్యూ-9బీఈ, ఎఫ్ డీ- 2000, హెచ్‌క్యూ-16ఎఫ్‌ఈ గగనతల రక్షణ వ్యవస్థలపై పాక్ ఆధారపడుతోంది. వీటితోపాటే పాతతరం ఎల్‌వై-80, ఎఫ్‌ఎం-90 రకాలూ ఎంతోకొంత పాక్‌కు సాయపడుతున్నాయి. 40 కిలోమీటర్ల స్థాయిలో లక్ష్యాలను ఛేదించడానికి ఎల్‌వై-80ను పాక్ వాడుతోంది. మే 7వ తేదీ అర్ధరాత్రి దాటాక భారత్ చేసిన దాడిలో హెచ్‌క్యూ-16 వ్యవస్థ నాశనమైంది. చైనా నుంచి 2021లో హెచ్‌క్యూ-9పీ దీర్ఘశ్రేణి గగనతల రక్షణ వ్యవస్థను దిగుమతి చేసుకుంది. తమ గగనతలంలోకి వచ్చిన శత్రు క్షిపణులను 125 కిలోమీటర్ల దూరం నుంచే గుర్తించి నేలమట్టంచేయగలదు. యుద్ధ విమానాలనూ అడ్డుకోగలదు.

## తప్పుడు ప్రచారాల్లో పాక్ ఆరితేరింది



**ఇంటర్నెట్ డెస్క్:** భారత్‌లోని ప్రార్థన స్థలాలనూ పాకిస్థాన్ లక్ష్యంగా చేసుకుంటోందని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. పాక్ తన దుశ్చర్యలను అంగీకరించే బదులు.. భారత్‌పై దుష్ప్రచారం చేస్తోందన్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారాల్లో ఆ దేశం ఆరితేరిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌లోని నన్కానా సాహిబ్ గురుద్వారాను భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిందని, ఇది మరో పచ్చి అబద్ధమని ఖండించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే ఉద్దేశంతో ఈ ఘటనలకు మతపరమైన రంగును పులిమేందుకు దాయాది దేశం యత్నిస్తోందని విమర్శించారు.

**4 గగనతల వ్యవస్థలపై భారత్ దాడి..**

"భారత నగరాలు, పౌర సదుపాయాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్థాన్ గురువారం రాత్రి రెచ్చగొట్టే చర్యలకు దిగింది. బఠిండా సైనిక స్థావరం లక్ష్యంగా డ్రోన్‌లు దూసుకొచ్చాయి. భారత సాయుధ బలగాలు వాటిని తిప్పికొట్టాయి. ఇందులో భాగంగా పాకిస్థాన్‌లోని నాలుగు గగనతల రక్షణ వ్యవస్థలపై దాడులు చేశాం. ఒక ఏడీ రాడార్ వ్యవస్థను భారత డ్రోన్ ధ్వంసం చేసింది. ఈ దాడులను పాకిస్థాన్ అధికార యంత్రాంగం తిరస్కరించడం.. వారి ద్వంద్వ వైఖరిని తెలియజేస్తుంది"

**పాక్ మిలిటరీ పోస్ట్ ధ్వంసం..**

"నియంత్రణ రేఖ వెంట పాఠశాలలు, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా పాక్ దాడులు చేస్తోంది. పూంచ్‌లోని ఓ స్కూల్ సమీపంలోని ఇంటిపై దాడి ఘటనలో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. కాల్పుల నేపథ్యంలో పాఠశాల సిబ్బంది సహా అనేకమంది స్కూల్ కింద ఉన్న బంకర్లలో తలదాచుకున్నారు. అదృష్టవశాత్తూ ఆ పాఠశాల మూసివేసి ఉండటంతో భారీ ప్రమాదం తప్పింది. దాయాది మరింత దిగజారిందనడానికి ఈ చర్యలే నిదర్శనం" అని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ప్రస్తుత భద్రత పరిస్థితుల దృష్ట్యా కర్తార్‌పుర్ సాహిబ్ కారిడార్ సేవలను తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు నిలిపివేసినట్లు విక్రమ్ మిస్రీ తెలిపారు. నేడు అంతర్జాతీయ ద్రవ్యనిధి (%×వీఖీ%) సమావేశం జరుగుతోందన్న ఆయన.. పాక్‌కు సంబంధించి భారత్ తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తుందన్నారు. తదుపరి నిర్ణయం బోర్డు తీసుకుంటుందని చెప్పారు.

## ఆర్మీ చీఫ్‌కు కేంద్రం స్పెషల్ రైట్స్



పాకిస్థాన్ పన్నాగాలకు చెక్ పెట్టేందుకు భారత ఆర్మీ చీఫ్‌కు కేంద్ర ప్రభుత్వం మరిన్ని అధికారులను కట్టబెట్టింది. డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులు చేసిన పాకిస్థాన్‌కు భారత్ చుక్కలు చూపించడంతో దాయాది దేశం మరో కుతంత్రానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాక్ ఎత్తులను చిత్తు చేసేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది.

**సిద్ధంగా ఉండాలని సూచన**

అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం. టెరిటోరియల్ ఆర్మీలోని అధికారులను, నమోదు చేసుకున్న సిబ్బందిని పిలిచేందుకు ఆర్మీ చీఫ్‌కు అధికారం కల్పించింది కేంద్రం. రెగ్యులర్ ఆర్మీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించింది. అయితే ఇప్పటి వరకు టెరిటోరియల్ ఆర్మీ సిబ్బంది పలు సందర్భాల్లో యుద్ధాల్లో పాల్గొన్నారు. 1962, 1965, 1971ల్లో జరిగిన యుద్ధాల్లో భారత సైన్యంతో కలిసి పనిచేశారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సేవ కార్యక్రమాలు చేశారు. ఇటీవల కేరళలో వరదలు వచ్చిన సేవలు అందించిన మాలీవుడ్ స్టార్ హీరో మోహన్ లాల్ కూడా టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయి అధికారే.

**ధోనీ, సచిన్, అనురాగ్**

ఆ జాబితాలో మోహన్ లాల్‌తోపాటు టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, కాంగ్రెస్ నేత సచిన్ పైలట్, భారత మాజీ దిగ్గజం కపిల్ దేవ్, బీజేపీ నేత అనురాగ్ ఠాకూర్, అథ్లెట్ అభినవ్ బింద్రా సహా పలువురు సెలబ్రిటీలు టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయిలో ఉన్నారు. అయితే కనీస అర్హత సర్వీస్ పూర్తి చేసిన వారికి పింఛనుతోపాటు క్యాంటీన్, మెడికల్, ఎల్‌టీ అలవెన్సులు అందిస్తుంది కేంద్ర ప్రభుత్వం.

**దాదాపు 50 వేల మంది!**

టెరిటోరియల్ ఆర్మీ గురించి ఒక్క చెప్పాలంటే సైనిక రిజర్వ్ ఫోర్స్ అని చెప్పవచ్చు. ఇందులోని వారికి అధికారులకు రెగ్యులర్ ఆర్మీ తరహాలోనే శిక్షణ ఉంటుంది. వారంతా బయట తమ పనులు చేసుకుంటూనే వాలంటరీగా సైన్యంతో పనిచేస్తుంటారు. ప్రస్తుతం దాదాపు 50 వేల మంది వరకు అలా ఉన్నట్లు సమాచారం. టెరిటోరియల్ ఆర్మీ అధికారుల్లో పలువురు ఇప్పటికే శౌర్య, విశిష్ట పురస్కారాలను కూడా అందుకున్నారు.

# హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తయితే ప్రతి ఎకరాకు సాగునీరు

-మొదటిపేజీ తరువాయి

గత పాలకుల నిర్లక్ష్యంతో ఐదేళ్లు హంద్రీనీవా పనులు ఆగిపోయాయని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులను శరవేగంగా పూర్తి చేస్తోందని అన్నారు. 1996, మార్చి 11వ తేదీన నేను ఉరవకొండ నియోజకవర్గంలో హంద్రినీవాకు శంకుస్థాపన చేశాను. ప్రియతమ నేత ఎన్టీఆర్ కల హంద్రినీవా. ఆనాడు రాయలసీమకు నీరు లేదు. ఎడారిగా మారిపోతుందని అందరూ చేతులెత్తేశారు. అలాంటి పరిస్థితుల్లో నమ్మకం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్. మిగులు జలాలు వాడుకునే అవకాశం ఏపీకి ఉందని భావించిన ఎన్టీఆర్ హంద్రినీవా, గాలేరు, నగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులు తెచ్చి సీమ దశదిశా మార్చే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత నేను ముఖ్యమంత్రి అయ్యాక సీమకు ఏం చేయాలో అన్నీ చేశాను. రాయలసీమ రాళ్ల సీమ అని చాలామంది అన్నారు. రతనాలసీమ చేస్తానని ఆరోజు చెప్పాను. మొన్నటి ఎన్నికల్లో కూటమికి జిల్లా వాసులు పట్టం కట్టారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి కుప్పం వరకూ హంద్రినీవా 770 కిలోమీటర్లు పొడవుంది. ఇది ఆసియాలోనే పొడవైనది. ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్%-%1 కింద కర్నూలు జిల్లాలో 77,094, నంద్యాల జిల్లాలో 2,906, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు... మొత్తం 1,98,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఫేజ్%-%2 కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ నీటితో హార్టికల్చర్ పంటలు వేసుకుంటే రైతాంగం ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఇజ్రాయిల్ దేశంలో అప్పట్లోనే మైక్రో ఇరిగేషన్ తో పంటలు పండించేవారు. ఈ విధానానికి దేశంలో మనమే మొదటిగా శ్రీకారం చుట్టాం. గత ఐదేళ్లలో డ్రిప్ , మైక్రో ఇరిగేషన్ పథకాలు ఇవ్వలేదు. దేశంలోనే 90 శాతం డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ ఇచ్చేది ఏపీ ప్రభుత్వమే . పోలవరం%-%బనకచర్ల పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. 2 వేల టీఎంసీల నీరు గోదావరి నుంచి సముద్రంలోకి పోతోంది. అందులో 300 టీఎంసీ నీరు మనం తెచ్చుకోగలిగితే రాష్ట్రమంతా సస్యశ్యామలం అవుతుంది. ప్రతి ఎకరాకు నీరు అందుతుంది. రైతులు బంగారం పడిస్తారు. ప్రాజెక్టు కోసం రూ. 81 వేల కోట్లు కావాలి. సంకల్పం ఉంటే అదే దారి



చూపుతుంది. పోలవరం నుంచి బనకచర్ల వరకూ నీరు తెస్తే నా జీవితం సార్థకమవుతుంది.

### ఉరవకొండకు హామీలు..

ఉరవకొండకు టెక్స్ టైల్ పార్క్ మజూరు చేస్తున్నాం. గొట్టిపాడు దగ్గర బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం. కొట్టాలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేస్తున్నాం. జీడిపల్లి నిర్వాసితులకు వెంటనే పరిహారం అందిస్తాం. 40 వేల ఎకరాల్లో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పునరుద్ధరిస్తాం. రామసాగరం బ్రిడ్స్ ,జీడిపల్లి, భైరవారి తిప్ప , పేరూరు సహా అన్నింటికి ప్రాధాన్యత ఇచ్చి పూర్తిచేస్తాం. చాయాపురం గ్రామాభివద్ధికి ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తాం.

### పీ4తో పేదరిక నిర్మూలనకు శ్రీకారం

అభివద్ధి వికేంద్రీకరణ గురించి ఆలోచిస్తున్నాను. పేదరికం నుంచి అందరినీ పైకి తేవాలి. నేను అవకాశాలను ఉపయోగించుకుని అంచెలంచెలుగా ఎదిగాను. సమాజంలో పైకొచ్చిన 10 శాతం మంది కింద స్థాయిలో ఉన్న 20 శాతం మందిని ఆదుకోవాలి. 2029 నాటికి పేదరికం లేని సమాజాన్ని తయారుచేయడం నా లక్ష్యంగా పెట్టుకున్నాను. ఉగాది రోజున పీ4కు శ్రీకారం చుట్టాం అని పేర్కొన్నారు.

### పేద కుటుంబానికి అండగా..

బంగారు కుటంబానికి ఎంపికైన సాయాపురం గ్రామస్థురాలు పార్వతి మాట్లాడుతూ

నాకు నలుగురు పిల్లలు. వారిలో ముగ్గురు ఆడపిల్లలు. రెండేళ్ల క్రితం కరెంటు షాక్ కొట్టడంతో మా ఆయన ఆరోగ్యం పాడయ్యింది. ఆయన ఏం సంపాదించలేడు. కూలి పనికి వెళ్లి నేనే కుటుంబాన్ని పోషిస్తున్నాను. ఉండటానికి ఇల్లు ఇచ్చి, నా భర్తకు ఉపాధి కల్పించాలని సీఎంను కోరారు. సీఎం వెంటనే స్పందిస్తూ ఇల్లు నిర్మించడంతో పాటు నలుగురు పిల్లలకు ఒకొక్కరికి రూ. లక్ష డిపాజిట్ చేస్తాం. తల్లికి వందనం కింద రూ. 15 వేలు ఇస్తాం. ఆమెకు ఉపాధి, ఆమె భర్తకు ఉద్యోగం ఇచ్చే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. రూ. 5 వేల పెట్టుబడితో వ్యాపారం మొదలుపెట్టి రూ. 250 కోట్ల టర్నోవర్ స్థాయికి ఎదిగిన అనంతయ్య పార్వతి కుటుంబాన్ని ఆదుకుంటానని ముందుకొచ్చారు.

# ఇక సీరియస్ యాక్షన్

**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ నేడు తరచూ ఒకే మాట చెబుతున్నారు. తాను మారానని అంటున్నారు. అంటే గతంలో తాను చేసిన తప్పులేమిటో ఆయన అర్థం చేసుకునట్లే ఉంది. ఎందుకంటే మారానంటూ ఆయన ఏ నేతలతో సమావేశమైనా ఇదేరకమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. నేతలకు దూరంగా ఉండటం, కార్యకర్తలతో టచ్ మీ నాట్ అంటూ వ్యవహరించడంతో పాటు ప్రజలకు కూడా దూరమై కేవలం తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయానికే ఆయన అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు పనిచేశారు. అప్పుడు ఎవరి మాట చెవికెక్కించుకోలేదు. అధికారులను చుట్టూపెట్టుకుని వారు ఆడినట్లే ఆడారు. దాని ఫలితంగానే దారుణమైన ఓటమిని చవి చూడాల్సి వచ్చింది.దీంతో పాటు చుట్టూ కోటరీ కూడా జగన్ ఓటమికి కారణమయింది. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు జగన్ దృష్టికి వారు తీసుకెళ్లలేదు. అంతేకాదు.. జగన్ ఏం చెప్పినా దానికి ఊ కొట్టడమే తప్పించి అలా కాదు.. ఇలా చేస్తే బాగుంటుందన్న సలహాలు, సూచనలు చేసిన వారు కూడా లేరు. అసలు జగన్ వింటారని అనుకోలేం కానీ కానీ కనీసం ఆ ప్రయత్నం చేసిన నేతలు కూడా లేరు. అధికారంలో ఉన్నప్పుడు ఆ వ్యవహారం నడిచింది. అయితే అధికారం కోల్పోయిన తర్వాత తాను ఏం తప్పులు చేశారో ఇప్పుడు అర్థమవుతుంది. తాను తీసుకున్న నిర్ణయాలతో ఎంత మంది బాధపడ్డారు.. తన విజయం కోసం పనిచేసిన వారే ఆర్థికంగా నష్టపోయారన్న విషయం జగన్ కు ఇప్పటి కాని తెలిసి రాలేదుదీంతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలను భారీ స్థాయిలో అమలు చేసినా ప్రజలు గెలిపించకపోవడానికి అనేక కారణాలున్నాయి. నలభై శాతం ఓట్లు వచ్చాయని, మూడు పార్టీలు కలవడంతోనే కూటమి గెలిచిందని నచ్చ చెప్పుకున్నప్పటికీ నాడు తాను చేసిన పనుల కారణంగానే పది శాతం ఓట్లు పూర్తిగా దూరమయ్యాయన్నది అర్థమయింది. ప్రధానంగా మధ్యతరగతి, కొన్ని సామాజికవర్గాల వారిని



జగన్ కావాలని దూరం చేసుకున్నారు. ఇక అనేక చోట్ల వైసీపీ ఎమ్మెల్యేలు, కొందరు నేతలు భూ కబ్జాలకు పాల్పడుతున్నా పట్టించుకోలేదు. ఒకటి రెండు ఫిర్యాదులు వచ్చినా భూ కబ్జాలు చేసిన వారిని వెనకేసుకు వచ్చారు. దీంతో తమఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్న అభద్రత నెలకొంది.మరొక వైపు వాలంటీర్లు దారుణంగా పార్టీని దెబ్బతీశారు. తాజాగా మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ కూడా వాలంటీర్ల వల్లనే తాము ఓడిపోయామని చెప్పారంటే జగన్ కు అర్థం కాకుండా ఉంటుందా? వాలంటీర్లే అన్నీ పనులు చేస్తుంటే కార్యకర్తలతో ప్రజలకు పనిలేకుండా పోయింది. ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారు. దీంతో మరొకసారి తాను గెలుద్దామని అనుకుంటే.. వాలంటీర్లు కూడా ఎన్నికల్లో సహకరించకుండా ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించింది. దీంతో ఓటర్లు చంద్రబాబు ఇచ్చిన హామీలకు అటు వెళ్లిపోయారు. ఇప్పుడు జగన్ మారారంటున్నారు. అధికారంలోకి వస్తే తాను కార్యకర్తలకు పెద్దపీట వేస్తానని చెబుతున్నారు. వారికి ప్రాధాన్యత ఇస్తానని అంటున్నారు. అదే సమయంలో తనను నమ్ముకున్న వారికి అన్యాయం చేయనని పదే పదే చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందన్నది భవిష్యత్ సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

# మద్యం స్కాం... అందరూ ఇరుక్కున్నట్టేనా

**గుంటూరు :** ఏపీ మద్యం కుంభకోణంలోకీలక పరిణామం. ఇప్పటికే వైసీపీ ప్రభుత్వంలో మద్యం కుంభకోణం జరిగినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ తేల్చింది. రూ.3200 కోట్ల లిక్కర్ స్కాం జరిగినట్లు నిర్ధారించింది. కీలక అరెస్టులను సైతం పూర్తి చేసింది. త్వరలో ఎలక వ్యక్తిని అరెస్టు చేస్తారని ప్రచారం జరిగింది. ఇలాంటి సమయంలో ఓ ఆసక్తికర అంశం వెలుగులోకి వచ్చింది. మనీలాండరింగ్ చట్టం కింద దర్యాప్తు చేసేందుకు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్ట్ సిద్ధమవుతోంది. ఇప్పటివరకు జరిగిన విచారణలో తేలిన అంశాలు, ఆధారాలు తమకు ఇవ్వాలంటూ సిట్ ను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కోరినట్లు తెలుస్తోంది.విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటైన సంగతి తెలిసిందే. గత కొద్దిరోజులుగా మద్యం కుంభకోణానికి సంబంధించి సమగ్ర దర్యాప్తు ఈ బృందం చేస్తోంది. ముఖ్యంగా రాజ్ కసిరెడ్డి అరెస్టు తర్వాత ఈ మొత్తం కుంభకోణం పై ఒక నిర్ధారణకు వచ్చింది ప్రత్యేక దర్యాప్తు బృందం. ఈ తరుణంలో ఈడి ఎంట్రీ ఇచ్చింది. మొత్తం వివరాలను తమకు ఇవ్వాలని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కోరినట్లు తెలుస్తోంది. సిట్ అధిపతిగా ఉన్న విజయవాడ కమిషనర్ కు




లేఖ రాసినట్లు సమాచారం. దీంతో త్వరలో ఈ వివరాలను వీడితో కూడా పంచుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ సిద్ధమవుతోంది. సిట్ నుంచి వివరాలు రాగానే ఈడి ఈ కేసును మనీ లాండరింగ్ చట్టం కింద నమోదు చేసి దర్యాప్తు చేయనుంది.కూటమి( అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం కుంభకోణం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. సిఐడి దర్యాప్తు చేసింది. ప్రాథమిక వివరాలను వెల్లడించింది. అయితే సిఐడి దర్యాప్తు ఒక్కటే చాలదని.. ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ కూడా అవసరమని భావించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మొత్తం ప్రాథమిక అంశాలతో పాటు లోతైన విచారణ జరిగింది. ఈ నేపథ్యంలోనే ఈడి ఎంట్రీ ఇచ్చింది. నమోదు చేసిన ఎఫ్ఐఆర్ తో పాటు సీజ్ చేసిన బ్యాంక్ ఖాతాల వివరాలు కూడా కోరినట్లు తెలుస్తోంది. ఇప్పటికే సూత్రధారిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి, ఆయన అనుచరుడు మహిళా దిలీప్ కూడా అరెస్టు అయ్యారు. వీరితోపాటు మాజీ సీఎం జగన్కు కార్యదర్శిగా పనిచేసిన ధనుంజయ రెడ్డి, ఓ ఎస్ బీ గా పని చేసిన కృష్ణమోహన్ రెడ్డి, మరో నిందితుడు గోవిందప్ప అరెస్టుకు రంగం సిద్ధమవుతోంది. వీరికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించడంతో అరెస్టు చేసేందుకు సిట్ గాలిస్తోంది.వాస్తవానికి కూటమి ప్రభుత్వం పక్కా ఆధారాలతో వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో మద్యం కుంభకోణం జరిగినట్లు గుర్తించింది. కీలక నేత హస్తం ఉందని అనుమానిస్తోంది. పార్లమెంటులో టిడిపి పక్ష నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఈ అంశంపైనే మాట్లాడారు. అటు తరువాత కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాను కలిసి కీలక ఆధారాలు చూపించారు. అప్పటినుంచి మద్యం కుంభకోణం వేగవంతం అయ్యింది. సిట్ దూకుడుగా అడుగులు వేస్తోంది. అరెస్టులు సైతం కొనసాగాయి. ఇప్పుడు మనీ లాండరింగ్ కింద ఈడి ఎంటర్ కావడంతో.. కేసు మరింత బిగిసుకునే పరిస్థితి ఉంది.

## వారి కోసం దేశమంతా ప్రార్థించే సమయమిది

-మొదటిపేజీ తరువాయి

భగవంతుడిని ప్రార్థించాలని అన్నారు. శత్రు సేనలను కట్టడి చేసి, దేశాన్ని కాపాడే గొప్ప శక్తిసామర్థ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం మన త్రివిధ దళాలకు మెండుగా ఉన్నాయని చెప్పారు. వారి కోసం దేశమంతా ప్రార్థించే సమయమిదని పవన్ కల్యాణ్ అన్నారు. ఇవాళ(శుక్రవారం) ఈ మేరకు పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు. జనసేన పక్షాన మంగళవారం ఉదయం షష్ట షణ్ముఖ క్షేత్రాలైన తిరుత్తణి, తిరుచెందూరు, పళని, తిరుపరంకుంద్రమ్, స్వామిమలై, పలముదిరచోళై క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు చేయించాలని నిర్ణయించామని పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా ప్రతి క్షేత్రానికి ఒక శాసన సభ్యుడు, జన సైనికులను పంపించి పూజలు చేయిస్తామని చెప్పారు. కర్ణాటకలోని కుక్కే, ఘాటీ సుబ్రహ్మణ్య క్షేత్రాలు, ఆంధ్రప్రదేశ్లోని మోపిదేవి, బిక్కవోలులోని సుబ్రహ్మణ్య ఆలయాలు, ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వర ఆలయం, పిఠాపురం శ్రీ పురుహూతిక దేవి ఆలయాల్లో పూజలు చేయిస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ ఆదివారం శ్రీకాకుళం జిల్లా అరసవల్లిలోని శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో సైన్యానికి సూర్య శక్తి తోడుండేలా పూజలు చేస్తునట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. వీటితోపాటు రాష్ట్రంలోని వివిధ క్షేత్రాల్లోనూ సైన్యం కోసం, యుద్ధ ప్రభావం ఉన్న జమ్ము, కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, హరియాణ రాష్ట్రాల ప్రజల క్షేమాన్ని కోరుతూ పూజలు చేయాలని అన్నారు. క్రైస్తవ ధర్మాన్ని విశ్వసించేవారు చర్చిల్లో, ఇస్లాం ధర్మాన్ని ఆచరించేవారు మసీదుల్లో ప్రార్థనలు చేపడతారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## యాక్టివ్ పాలిటిక్స్ కు దూరమేనా...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకోన్నారని తెలిసింది. ఇక దేశ రాజకీయాల వైపు చూస్తున్నారా? కేంద్ర మంత్రిగా వెళ్లాలనుకుంటున్నారా? అంటే జరుగుతున్న పరిణామాలు అదే చెబుతున్నాయి. రానున్న కాలంలో ఇక్కడ జనసేన, టీడీపీ, బీజేపీ కలసి పోటీ చేసినప్పటికీ తాను రాష్ట్ర రాజకీయాల నుంచి దూరంగా ఉండాలని ఆయన భావిస్తున్నట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉండే కంటే కేంద్రంలో మంత్రి పదవి తీసుకుని దేశ వ్యాప్తంగా పర్యటిస్తూ ఇటు బీజేపీతో పాటు జనసేనను కూడా బలోపేతం చేయాలని ఆయన భావిస్తున్నారని అంటున్నారు. అందుకోసమే తన సోదరుడు నాగబాబును ఇక్కడి పార్టీని పర్యవేక్షించేందుకు ఎమ్మెల్సీ చేశారంటున్నారు.ఆంధ్రప్రదేశ్ లో ఎన్నాళ్లున్నా ఇక ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. పార్టీ అభిమానులు, కాపు సామాజికవర్గం నుంచి తనను ముఖ్యమంత్రి కావాలని బలంగా కోరుకుంటున్నారు. కానీ అనుభవం ఉన్న చంద్రబాబు ఉన్నసమయంలో తాను ముఖ్యమంత్రి పదవి చేపట్టలేరు. అందుకే పవన్ కల్యాణ్ కూడా తరచూ మరో పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చెబుతున్నారంటున్నారు. చంద్రబాబు ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ తాను కేంద్ర మంత్రిగా వెళితే రాష్ట్రానికి కూడా కొంత ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు. దీంతో పాటు ఇక్కడ తన సోదరుడు నాగబాబును మంత్రిని చేస్తే ఆయన పార్టీతో పాటు కూటమి నేతలకు దగ్గరగా ఉండే అవకాశముంటుందని ఆలోచిస్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పదవి అంటే ఆరోవేలుగా అందరూ అభివర్ణిస్తారు.మంత్రికి మించి ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేకించి ఎటువంటి అధికారాలుండవు. అదే కేంద్ర మంత్రి అయితే ముఖ్యమంత్రి తో సమానమైన హోదా ఉంటుంది. దీంతో పాటు ప్రొటోకాల్ కూడా ఉంటుంది. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం, తనను అభిమానించడం వల్లనే కొంత ప్రాధాన్యత ఇస్తున్నా ఈ పదవి అంటేనే పవన్ కల్యాణ్ కు మొహం మొత్తిందని అంటున్నారు. ఎన్నాళ్లు చేసినా ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకోవాల్సి వస్తుంది తప్ప ఎదుగుదల ఉండదని, అదే మోదీ కేబినెట్ లోకి వెళితే కొంత ఇమేజ్ కూడా పెరుగుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నారని సమాచారం. అయితే ఇప్పటికిప్పుడు కాకపోయినా వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు కు పోటీ చేయాలన్న ఆలోచన చేస్తున్నారని అంటున్నారు.మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి ఖచ్చితంగా వస్తుందన్న నమ్మకమే ఈ ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. అందుకే పవన్ కల్యాణ్ బీజేపీ లైన్ లోకి వెళ్లారంటున్నారు. సనాతన ధర్మం అంటూ ఆయన నినాదాన్నిచేయడం కూడా ఇందులో భాగమేనని చెబుతున్నారు. మరొకవైపు నరేంద్ర మోదీ కూడా తనంటే మంచి అభిప్రాయం ఉంది. మోదీ గుడ్ లుక్స్ లో ఉన్నారు. ఈ సమయంలో మోదీ కేబినెట్ లో మంత్రిగా చేరితే కొంత వెసులుబాటు దొరుకుతుందని, రాష్ట్ర రాజకీయాలకు అవసరమైతే తర్వాత రావచ్చన్న యోచనలో పవన్ కల్యాణ్ ఉన్నారంటున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటు నుంచి పోటీ చేస్తారన్న ప్రచారం కూడా ఊపందుకుంది.

## జనాలకు దూరంగా మంత్రులు



**నెల్లూరు :** కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమే యాక్టివ్ గా ఉంటే సరిపోదు. మంత్రివర్గంలోని అందరు సభ్యులు సమిష్టిగా అడుగులు వేస్తేనే కూటమి ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో గట్టెక్కుతుంది. వన్ మ్యాన్ షో ఇప్పుడు పనికి రాదు. గత ప్రభుత్వంలో జరిగిన లోటు పాట్లు ఈ ప్రభుత్వంలో కంటిన్యూ అవుతున్నాయి. చంద్రబాబు నాయుడు ఏ జిల్లాకు వెళ్లినా అక్కడ పార్టీ నేతలు, కార్యకర్తలతో మాత్రం ఖచ్చితంగా సమావేశమవుతున్నారు. కానీ మంత్రులకు మాత్రం తీరిక లేదు. రిబ్బన్ కట్ చేసి జిల్లాల నుంచి వెనుదిరిగి వస్తున్నారు. దీంతో చంద్రబాబు మంత్రుల విషయంలో గత కొన్ని నెలలు చేస్తున్న హెచ్చరికలు కూడా పనిచేయడం లేదన్నది తెలుగుదేశం పార్టీ లో వినిపిస్తున్న టాక్.అనేక జిల్లాల్లో టీడీపీ నేతల మధ్య వైరం తారా స్థాయికి చేరుకుంది. ఒకరంటే ఒకరికి పడటం లేదు. ఎమ్మెల్యేలు కూడా ముఖ్యనేతలను, కార్యకర్తలను కలుపుకుని వెళ్లడం లేదు. ఇసుక, మద్యం వంటి వ్యాపారాల్లో కొందరు ఎమ్మెల్యేలు ఉండి పార్టీ నేతలను, కార్యకర్తలను పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై పార్టీ కేంద్ర నాయకత్వానికి అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. అనేక చోట్ల గ్రూపులుగా విడిపోయి పార్టీ పిలుపు నిచ్చిన కార్యక్రమాలు కూడా వేర్వేరుగా జరుపుకుంటున్నారు. ఈ విషయం మంత్రుల దృష్టికి వచ్చినా పట్టించుకోవడం లేదు. జిల్లా ఇన్ ఛార్జి మంత్రులు కానీ, ఆ జిల్లాకు చెందిన మంత్రులు కానీ తమకెందుకు వచ్చిందన్న ధోరణిలో ఉన్నారుమరొకవైపు కూటమి నేతల మధ్య కూడా సయోధ్య లేదు. అనేక జిల్లాల్లో విడివిడిగానే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఎవరి జెండా వారిదే. ఎవరి అజెండా వారిదే. ఈ విషయంలోనూ మంత్రలు పట్టించుకోవడం లేదు. చంద్రబాబు పార్టీ అధినేతగా చిన్న చిన్న విషయాలను సర్దు చాటు చేసే సమయం ఉండదు. వాటిని మంత్రులు దగ్గరుండి సమయం వెచ్చించి కూర్చుని మనసు పెట్టి పని చేస్తే చాలా వరకూ విభేదాలు సమసిపోతాయి. చిన్న చిన్న సమస్యలే అయినా వాటిని పరిష్కరించే వారు లేక మరింత తీవ్రమై గ్యాప్ పెరిగి పార్టీకి నష్టం చేకూర్చే విధంగా తయారవుతున్నాయి. ఈ ప్రభావం వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా ఉండే అవకాశముంది.మంత్రులకు ఫ్రీ హ్యాండ్ లేదా? అంటే దానికి పార్టీ నాయకత్వం నుంచి ఒకటే సమాధానం వస్తుంది. అసలు సమస్యపై దృష్టి పెడితే కదా? అది తీవ్రమైనదా? లేదా చిన్న సమస్య అని తెలిసేది అని సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. అసలు ప్రయత్నించకపోవడమే ఈ పరిస్థితికి కారణమని అంటున్నారు. గతంలోనూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గాలలో పార్టీ నేతల మధ్య నెలకొన్న విభేదాలే మొన్నటి ఎన్నికల్లో ఆ పార్టీ కొంప ముంచాయి. ఇప్పుడు అదే పరిస్థితి టీడీపీలోనూ ఉంది. అందుకే మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు ఈ విషయంలో మంత్రులకు క్లాస్ పీకారని చెబుతున్నారు. ఏదైనా పెద్ద సమస్య ఉంటే తన వద్దకు తేవాలని, చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని చెబుతున్నా మంత్రులు చెవికి ఎక్కించుకోవడం లేదు.

## సంపాదకీయం

# కౌలు రైతుల ఆర్థిక ఇబ్బందులు!

మానవ మనుగడకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా పరిగణించే మనం, ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేసే రైతును మాత్రం ఆర్థికంగా ఆదుకోలేకపోతున్నాం. సమస్యలకు కారణాలు ఏవైనా బలిపశువు మాత్రం రైతే. ప్రముఖ తెలుగు దినపత్రికల కథనాల ప్రకారం గత కొన్ని నెలల్లో తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. అందులోను యువ కౌలు రైతుల ఆత్మహత్యలు చేసుకోవడం గమనిస్తున్నాం. ఒక వైపు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు యువత వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకోవాలని సూచిస్తున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు జరగడం మరింత బాధాకరం. తగినంత వ్యవసాయేతర ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల గ్రామీణ యువత ఇలాంటి సంఘటనలు చాలా ప్రభావితం చేస్తాయి. రైతుల ఆత్మహత్యలకు ప్రధాన కారణం అప్పుల భారం. ప్రభుత్వ అధికారికా లెక్కలైన 77వ జాతీయ నమూనా సర్వే కార్యాలయం (ఎన్ఎస్ఎస్ఒ)-వ్యవసాయ గృహాల పరిస్థితి అంచనా -2018- 19 ప్రకారం దేశంలోని 50.2 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పుల భారాన్ని మోస్తున్నాయి. అదే విధంగా, మన రాష్ట్రంలో 91.7 శాతం రైతు కుటుంబాలు అప్పులు బారినపడ్డాయి. ఇలా అప్పుల భారాన్ని తట్టుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అందులోను కౌలు రైతులు సాధారణ రైతుల కంటే అధికంగా నష్టపోతున్నారు. దేశవ్యాప్తంగా సుమారుగా 22.804 మిలియన్ల వ్యవసాయ కుటుంబాలు అనగా మొత్తం సాగు కుటుంబాలలో 17.3% శాతం వ్యవసాయ కుటుంబాలు 13% వ్యవసాయ ప్రాంతాన్ని కౌలు రైతులు సాగుచేస్తున్నారు.

తెలంగాణ వ్యవసాయ గణన-2021- 22 ప్రకారం రాష్ట్రంలో 63.12 లక్షల హెక్టార్ల భూవిస్తీర్ణంలో మొత్తం భూకమతాల సంఖ్య 70.60 లక్షలు కాగా, భూమిని లీజుకు తీసుకున్న కుటుంబాల శాతం: 12.7 (2018-19). అందులో సుమారుగా 90.1 శాతం కౌలు రైతులు నేరుగా స్థిరమైన డబ్బు చెల్లించి సాగు చేయడం ద్వారా పంటలో నష్టం వస్తే అప్పుతోపాటు వడ్డీ చెల్లించలేక అప్పుల బారినపడుతున్నాడు. ఈ నేపథ్యంలో కౌలు రైతును ఆదుకోవడం ప్రభుత్వాల నైతిక బాధ్యత. ఆర్థిక నిచ్చెనలో అట్టడుగు స్థాయిలో ఉన్న వ్యక్తి కూడా సంతోషంగా ఉన్నప్పుడు మాత్రమే దేశ శ్రేయస్సు స్థిరంగా ఉంటుంది. కౌలు రైతుల సమస్యలు అనేక సంవత్సరాల నుండి కొనసాగుతున్నా ప్రభుత్వాలు కౌలు రైతులను ఆదుకోవడంలో విఫలమవుతున్నాయి. ప్రస్తుత దేశ కౌలు రైతుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని చూస్తే కౌలు వ్యవసాయం అనేది ఒక ఆర్థిక అవసరం, ఇంతకు ముందు అనుకున్నట్లుగా భూస్వామ్య విధానానికి చిహ్నం కాదు. వ్యవసాయం అన్నది భూస్వాములకు, కాడెద్దులు లేదా ఎకరం భూమి ఉన్నా వారికే పరిమితం కాకూడదు. నేటి ఆధునిక వ్యవసాయ విధానంలో యాంత్రీకరణ పెరగడం వల్ల వ్యవసాయం చేసే వారి పరిధి పెరిగింది. సామాన్య వ్యవసాయ కూలి తన శారీరక వ్యవసాయ సామర్థ్యం వల్ల తనకు సెంటు భూమి లేకున్నా కౌలుకు భూమిని తీసుకుని వ్యసాయాన్ని చేయడానికి ముందుకొస్తున్నాడు. అయితే, భూమి లీజుపై చట్టపరమైన ఆంక్షలు విధించడం వల్ల సాగు సామర్థ్యాన్ని అనేక విధాలుగా ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. అందులో ప్రధానంగా భూమి లీజుపై చట్టబద్ధమైన నిషేధం లేదా పరిమితులు వల్ల దేశంలోని చాలా రాష్ట్రాలలో దాచిన లేదా రహస్య కౌలుకు సాగుకు దారితీశాయి. అదే విధంగా కౌలు రైతులకు సంస్థాగత క్రెడిట్, బీమా, ఇతర ప్రభుత్వ సేవలకు దూరమవుతున్నారు. దానివల్ల రోజువారీ వ్యవసాయ పనులకు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నవి. అంతేకాకుండ, చాలా మంది భూయజమానులు తమ భూములను బీడుగా ఉంచడానికి ఇష్టపడుతున్నారు ఎందుకంటే తమ భూములను లీజుకు ఇస్తే భూమి హక్కును కోల్పోతారనే భయం ఉంది. ఈ నేపథ్యంలో, వివిధ రాష్ట్రాలలో ఉన్న వ్యవసాయ కౌలు చట్టాలను సమీక్షించి వేగవంతమైన గ్రామీణ పరివర్తన కోసం భూమి లీజును చట్టబద్ధం చేసి సరళీకరించాల్సిన అవసరం ఉంది. చట్టబద్ధమైన అధికారిక కౌలు వ్యవసాయం దోపిడీకి దారితీస్తుందనేది ఇకపై నిజం కాదు. వాస్తవానికి కౌలు రైతుల బేరసారాల శక్తి కాలక్రమేణా గణనీయంగా మెరుగుపడడంతోపాటు గ్రామీణ ప్రజలకు నియమాలు, చట్టాలపై అవగాహన పెరిగి ప్రజాస్వామ్య ప్రక్రియల ద్వారా రాజకీయంగా మరింత శక్తివంతులుగా మారారు. అందువల్ల, ప్రస్తుతం ఉన్న భూమి లీజును చట్టబద్ధం చేయడం వలన కౌలుదారులకు కాలపరిమితి భద్రతను అందిస్తుంది. భూమి లీజుకు చట్టబద్ధత చేయడం వల్ల కౌలుదారు రైతులకు సంస్థాగత రుణాలు, బీమా, వివిధ రకాల ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారు. దానితో సాగుకు ఎలాంటి ఆర్థికపరమైన అవరోధాలు లేకుండా పంటల ఉత్పత్తి మెరుగుపడుతుంది. భూమిలేని పేదల వ్యవసాయ సామర్థ్యం, సమాన త్వాన్ని మెరుగుపరచడం కోసం 2016లో నీతిఆయోగ్ వ్యవసాయ భూమి లీజింగ్‌పై నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి దేశంలోని వివిధ రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోగల వ్యవసాయ భూమి లీజింగ్‌పై నమూనా చట్టం రూపొందించింది. నమూనా చట్టంలో లీజు ఒప్పందం వివరాలు, నిబంధనలు, షరతులు స్పష్టంగా పొందుపర్చి కౌలు రైతులను ప్రభుత్వ అందించే అన్ని రకాల సేవలకు అర్హులుగా చేసే విధంగా రూపొందించింది. అంతేకాకుండా, భూయజమానికి భద్రత కల్పిస్తూ కౌలు రైతు భూమిపై ఎటువంటి హక్కును పొందదు, దీర్ఘకాలం కౌలుకు తీసుకున్న వారసత్వంగా భూమి హక్కును పొందలేరని స్పష్టంగా పొందుపర్చడమే కాకుండా ఎలాంటి సమయంలోనైనా లీజును ముందుగా హెచ్చరించి రద్దు చేయవచ్చని, ఒకవేళ వివాదాలు ఏర్పడినచో ఎలా పరిష్కరించాలో కూడా నమూనా చట్టంలో పొందుపర్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూపొందించిన ఆంధ్రప్రదేశ్ భూ లైసెన్స్ పొందిన సాగుదారుల చట్టం -2011ను ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 క్రింద తెలంగాణ భూ లైసెన్స్ పొందిన సాగుదారుల చట్టం, 2011 గా స్వీకరించి కొనసాగుతున్నది. ఈ చట్టంలో లైసెన్స్ పొందిన భూమి సాగుదారు అంటే ఎవరు, రుణ అర్హత కార్డు జారీ చేసి ప్రభుత్వ ఆర్థిక సంస్థలు పంట రుణాన్ని మంజూరు చేయవచ్చు అన్న మౌలిక అంశాలను పొందుపర్చినప్పటికీ చాలా అంశాలను స్పష్టంగా నిర్వచించబడలేదు లేదా ప్రస్తావించబడలేదు. ఈ తరుణంలో ప్రస్తుతం ఉన్న చట్టాన్ని నేటి మన రాష్ట్ర సాగు పరిస్థితులకు అనుగుణంగా నీతిఆయోగ్ వ్యవసాయ భూమి లీజింగ్‌పై నమూనా చట్టం ప్రకారం చాలా అంశాలను సవరించాలి. మన దేశంలో వ్యవసాయ భూముల రికార్డులను డిజిటలీకరణం చేయడానికి కేంద్ర ప్రభుత్వ కేబినెట్ డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌ను ఆమోదించింది. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ ద్వారా డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మించనుంది. అందులో అగ్రిస్టాక్ ద్వారా రైతుల పట్టిక, జియో రెఫరెన్సుతో కూడిన గ్రామా చిత్రాన్ని, పంటల విత్తిన పట్టిక రూపొందించి ప్రతి రైతుకు ఒక గుర్తింపు కార్డును ఇవ్వనున్నారు. కేబినెట్ డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌కు అనుగుణంగా మన రాష్ట్రంలో గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయ భూములను డిజిటలీకరణం చేయడానికి పూనుకున్నాయి. దీని ద్వారా రైతులకు ఉపయోగపడే అనేక రకాల సేవలను అందించడం సులువడంతో పాటు కౌలు రైతులు యజమానులు, ప్రభుత్వాల మధ్య కౌలుకు సంబంధిత సేవలు అందించడంలో సహాయపడవచ్చు. కౌలు రైతులను ఆదుకోవడంలో భూయజమాన్యులు కీలక పాత్ర పోషించనున్నారు. భూయజమానులు తమ భూములను కాపాడుకుంటూ కౌలు రైతులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను అందించడంలో అన్ని విధాలా సహకరించినట్లైతే కష్టపడి పండించే కౌలు రైతును ఆదుకొని వారి సంక్షేమంలో సహాయపడినవాళ్లవుతారు. స్వాతంత్ర్యం సమయంలో 70 శాతం దేశ జనాభా వ్యవసాయ మీద ఆధారపడి జీవన కొనసాగించేది. 2024 నాటికి వ్యవసాయం మీద ఆధారపడే వారి సంఖ్య 46.1 శాతానికి చేరింది. మరోవైపు పెరుగుతున్న దేశ జనాభాకు సరిపడా ఆహార భద్రతా కల్పించడం రానున్న రోజుల్లో ప్రధాన సమస్యగా మారనుంది. ఈ తరుణంలో వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకునే వారిని ప్రోత్సహించడం ప్రభుత్వాల బాధ్యత. కౌలు రైతుల చట్టపరమైన భద్రత కల్పించి వారికి కూడా సాధారణ రైతులకు ప్రభుత్వాలు అందించే పథకాల సేవలను అందించినట్లైతే సేద్యం చేసేవారి సంఖ్య పెరుగుతుంది.

# మరో సామాజిక విప్లవం




చరిత్ర అన్ని వేళలా ఒకేలా ఉండదు, కాలమాన పరిస్థితులకు తగ్గట్లు మారుతూ ఉంటుంది. కారల్ మార్క్ చెప్పినట్లు చరిత్ర అంటే వర్గ పోరాటమే. 19వ శతాబ్దంలో సాంఘిక సంస్కరణ ఉద్యమం, 20 శతాబ్దంలో జాతీయ స్వాతంత్ర్య పోరాటం, ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమాలు, ప్రస్తుతం 21వ శతాబ్దంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో సరియైన ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ప్రశ్నిస్తూ జనగణనలో కులగణనకై ఉద్యమం. ఇలా ఆయా కాలాల్లో ఆయా ఉద్యమాలు సమాజంపై ప్రభావాన్ని చూపుతూ చరిత్రగా నిలిచిపోయాయి. జనగణనలో కులగణన చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. 1931 జనాభా లెక్కల నేపథ్యంలో జనగణనలో కులగణన చేయాలనే ప్రతిపాదన 1951 జనాభా లెక్కల సందర్భంగా ముందుకొచ్చినప్పటికీ కేవలం ఎస్‌సి, ఎస్‌టిల జనాభాను మాత్రమే లెక్కించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. మొదటి బిపి కమిషన్ కాక కాళేశ్వర్ కమిషన్ సందర్భంగా, రెండవ బిసి కమిషన్ మండల కమిషన్ సందర్భంగా జనగణనలో కులగణన చర్చకు వచ్చింది. అయినా కేంద్రం ప్రభుత్వం ఒప్పుకోలేదు. ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో జనగణనలో కులగణన డిమాండ్ మరోసారి ముందుకొచ్చింది. జనగణనలో కులగణనకై డిమాండ్ ఎన్నిసార్లు ముందుకొచ్చినా కేంద్రం మాత్రం జనగణనలో కులగణన వల్ల దేశ ఐక్యత దెబ్బతింటుందని తోసిపుచ్చుతూ వచ్చింది. భాషా ప్రయోక్త రాష్ట్రాల విషయంలో కూడా ఈ రకమైన అభిప్రాయంతో అప్పటి నెహ్రూ ప్రభుత్వం ఉన్నప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో భాష ప్రయోక్త రాష్ట్రాలు ఏర్పాటు అయ్యాయి. 70 సంవత్సరాల భాష ప్రయోక్త రాష్ట్రాల చరిత్రలు దేశాన్ని విచ్ఛిన్నం చేయగల అనైక్యత ఎక్కడా సంభవించలేదని చెప్పవచ్చు. అంటే ఒక విషయంపై మనలో చాలా కాలంగా గూడుకట్టుకున్న ఆలోచనలు వాస్తవం కాదని తేలిపోయింది. జనగణనలో కులగణన చేయాలనే డిమాండ్ వచ్చినప్పుడల్లా తోసిపుచ్చిన చరిత్ర కాంగ్రె పార్టీదే.అయినప్పటికీ 2011లో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యుపిఎ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, కులగణన చేయడం జనగణనలో కులగణనకు మొదటిమెట్టుగా చెప్పవచ్చు. ఎన్‌డిఎ ప్రభుత్వం జనగణనలో కులగణనను వ్యతిరేకించినప్పటికీ ప్రస్తుతం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ పరిణామం. అయితే ఈ ఘనత మాత్రం దేశవ్యాప్తంగా ఈ వాదాన్ని చర్చకు తెచ్చిన కాంగ్రెస్ పార్టీది, ఆయా రాష్ట్రాల్లో జనగణనలో కులగణనకై డిమాండ్ చేసిన డిఎంకె, ఎస్‌పి, ఆర్‌జెడి లాంటి ప్రాంతీయ పార్టీలది. కులగణన చేయడమే కాదు, విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చట్టం చేసిన ఘనత తెలంగాణ రాష్ట్రానిదే. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కులగణనకు డిమాండ్ చేయడం, కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా కులగణనకు వాగ్దానం చేయడం, రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించడం, బిసి సంఘాల ఒత్తిడి నేపథ్యంలో కులగణన జరగడం, విద్య, ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల పెంపుకై శాసనసభ చట్టం చేస్తూ కేంద్రానికి పంపడం చకచగా జరిగిపోయాయి. 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం బిసి సంఘాలు ఢిల్లీలో 'జంతర్ మంతర్' వద్ద డిమాండ్ చేయడంతో కులగణనపై కేంద్రం ఆలోచనలో మార్పు వచ్చిండోచ్చు. కర్ణాటక, తెలంగాణ తోపాటు బీహార్ లాంటి రాష్ట్రాలు కులగణన పూర్తి చేయడం దేశంలో చాలా రాష్ట్రాల్లో కులగణనకై డిమాండ్లు వినిపించడంతో ఒక్కసారిగా కేంద్రం పునరాలోచనలోపడి ఉండవచ్చు. బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో చివరి ఉపన్యాసంలో మాట్లాడిన మాటలు కూడా కేంద్ర ప్రభుత్వంపై ప్రభావాన్ని చూపి ఉండవచ్చు. 'ఒక వ్యక్తికి ఒక ఓటు, ఒక ఓటుకు ఒక విలువ ద్వారా 26 జనవరి 1950 నుంచి మనం రాజకీయ సమానత్వంలోకి అడుగు పెట్టబోతున్నాం. కానీ కొన్ని వందల సంవత్సరాలుగా మన దేశంలో ఉన్న ఆచార, సంప్రదాయాలు మన సమాజంలో సామాజిక, ఆర్థికంగా సమానత్వం సాధించుటకు ప్రతిబంధకాలుగా ఉన్నాయి. రానున్న ప్రభుత్వాలు ఆ ప్రతిబంధకాలను తొలగిస్తూ సామాజిక, ఆర్థిక సమానత్వానికై ప్రయత్నించాలి. సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించనినాడు పీడిత ప్రజలు ఈ రాజ్యాంగ సభ కష్టపడి నిర్మించిన రాజకీయ ప్రజాస్వామిక వ్యవస్థను కుప్పకూలుస్తారు అని హెచ్చరించారు. ఈ 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ వర్గాలైన బిపి ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ సామాజిక, ఆర్థిక రంగాల్లో సమానత్వం చేకూర లేదనే చెప్పవచ్చు. ఒక వ్యక్తి ఒక ఓటు, ఒక ఓటుకు ఒక విలువ ద్వారా రాజకీయ సమానత్వం ఉన్నట్లు కనబడిన, ఆర్థిక అసమానతలు, ఓటు హక్కును నిజాయితీగా ఉపయోగించుకోలేని పరిస్థితుల వల్ల అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం గల రాజకీయ సమానత్వం ఇప్పటికీ సాధ్యం కాలేదు. దీనికి తోడు రాత్రికి రాత్రి ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ తీసుకొచ్చిన కేంద్రంపై దేశవ్యాప్తంగా బిసిలందరూ అసంతృప్తితో ఉన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ తగ్గడం, రానున్న బీహార్, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో జనగణనలో కులగణననే ప్రధాన ప్రచారాంశంగా ఉండడంతో కేంద్రం ఆలోచన మారి ఉండవచ్చు. సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వం సాధించాలంటే దేశవ్యాప్తంగా డిమాండ్‌గా వస్తున్న జనగణనలో కులగణన ఒక్కడే పరిష్కార మార్గంగా కేంద్రం భావించి ఉండవచ్చు. జనగణనలో కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతించాల్సిందే. అయితే ఇల్లు అలుకగానే పండుగా కాదన్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంబడి సంబరపడిపోకూడదు. రానున్న జనగణనలో కులగణనకై కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న మార్గదర్శకాలను బిసి సమాజం నిశితంగా గమనించాలి. జనగణనలో కులగణన చేస్తే సరిపోదు. కులగణన రిపోర్టు కనుగుణంగా మండల కమిషన్ సూచించిన 40 సిఫారసులను అమలు చేయాలి. సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాల్లో సమానత్వం సాధించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే జనగణనలో కులగణన చేపట్టినదానికి సార్ధకత చేకూరుతుంది. రాజ్యాంగ సభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన రాజకీయ, సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించబడుతుంది.

# భారత స్వాతంత్ర్యానికి స్ఫూర్తి




ఆధునిక భారతదేశ చరిత్రలో బ్రిటిష్ వలస పాలన, విధానాలకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప చారిత్రక సంఘటనే '1857 సిపాయిల తిరుగుబాటు'. బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీ... బెంగాలు నవాబు, ఆయన ఫ్రెంచి మిత్రుల కూటమికి 1757 జూన్ 23న ప్లాసీ నిర్ణయాత్మక యుద్ధం జరగగా, తర్వాత వందేళ్లకు ఈ తిరుగు బాటు చోటు చేసుకుంది. దీనినే 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం', 'సిపాయిల పితూరి', 'విప్లవోద్యమం'గా చరిత్రకారులు అభివర్ణించారు. వీరసావర్కర్ తాను రచించిన గ్రంథం ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ లో సిపాయిల తిరుగుబాటు ప్రథమ స్వాతంత్ర్య సమరమని పేర్కొనడం జరిగింది. ఉత్తర, మధ్య భారతదేశంలో బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం వైఫల్యంతో ముగిసింది. 1857 మే 10 న మీరట్‌లో సిపాయిలతో మొదలైన తిరుగుబాటు, ఉత్తర గంగా మైదానంలోను, మధ్య భారతంలోనూ పౌర తిరుగుబాటుగా మారి. తూర్పు భారత దేశంలో కూడా తిరుగుబాటు విస్తరించి, ఆయా ప్రాంతాల్లో బ్రిటిషు వారి అధికారాన్ని పెద్ద ఎత్తున సవాలు చేసి,1858 జూన్ 20 న తిరుగుబాటు దార్లను ఓడించడంతో ముగిసింది. హత్యలకు పాల్పడిన వారికి తప్ప తిరుగు బాటులో పాల్గొన్న మిగతా వారందరికీ బ్రిటిషు ప్రభుత్వం 1858 నవంబరు 1 న క్షమాభిక్ష మంజూరు చేసింది. యుద్ధం ముగిసినట్లు ప్రకటించినది మాత్రం 1859 జూలై 8 నే. 1856 డిసెంబరులో బ్రిటిష్ పాలకులు రాయల్ ఎన్ఫీల్డ్ (పి/53 లీ ఏన్ఫీల్డ్ రైఫిల్ 557 కాలిబర్) తుపాకీని ప్రవేశ పెట్టారు. దానికి వాడే తూటాల చివరి భాగాన్ని నోటితో కొరికి ఉపయోగించాల్సి ఉండేది. ఈ తుటాల చివర ఆవు పంది కొవ్వు పూసినట్లు వదంతులు వ్యాపించాయి. ఆవు హిందువులకు పవిత్రం, పంది ముస్లింలకు నిషేధం. కాబట్టి తూటాలను కొరకడాన్ని భారతీయ సిపాయిలు నిరాకరించారు. ఈ కొత్తరకం తుపాకులు ఇంగ్లండ్ లో ఆయుధ ఫ్యాక్టరీలో తయారయ్యేవి. ఇది హిందూ, ముస్లిం సైనికులను క్రైస్తవులుగా మార్చడానికి పన్నిన కుట్రగా భావించిన సిపాయిలు తిరుగుబాటుకు పూనుకున్నారు. ఆయితే బ్రిటీష్ వారు ఆ తూటాలను మార్చామనీ, కొవ్వులను తేనె పట్టునుండి లేదా నూనె గింజల నుండి సొంతంగా తయారు చేసుకోవటాన్ని ప్రోత్సహించామని చెప్పినప్పటికీ అవి సిపాయిలకు నమ్మకాన్ని కలిగించలేక పోయాయి. 1857 మార్చినెలలో 34వ దేశీయ పదాతి దళానికి చెందిన మంగళ్ పాండే అనే సైనికుడు బ్రిటిష్ సార్జంట్ మీద దాడిచేసి ఆయన సహాయకుని గాయపరచాడు. జనరల్ హెన్రీ మంగళ్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి, మంగళ్ పాండేను బంధించమని జమేదార్ని ఆజ్ఞాపించటం, జమేదార్, హెన్రీ ఆజ్ఞను తిరస్కరించటంతో తిరుగుబాటు ప్రారంభానికి అంకురార్పణ జరిగింది. బ్రిటీష్ వారు మంగళ్ పాండేను, జమేదారును ఏప్రిల్ 8న ఉరితీసి, దళం మొత్తాన్నీ విధులనుండి బహిష్కరించారు. మే 10న 11వ, 20వ అశ్వదళం సమావేశమై అధికారులను ధిక్కరించి 3వ పటాలాన్ని విడిపించారు. మే 11న ఇతర భారతీయులతో కలసి సిపాయిలు ఢిల్లీ చేరుకొని చివరి మొగలు చక్రవర్తి బహదూర్ షా నివాసమైన ఎర్రకోటని ఆక్రమించి చక్రవర్తిని ఢిల్లీసుల్తాన్ గా తిరిగి అధికారాన్ని స్వీకరించాల్సిందిగా వత్తిడి చేసారు. బహదూర్ షా తొలుత అంగీకరించక పోయినా, తరువాత ఒప్పుకొని తిరుగు బాటుకు నాయకత్వాన్ని వహించాడు. 1857 మే 10న మీరట్లోని బెంగాల్ అశ్విక దళంలో కొందరు సైనికులు ఢిల్లీ వైపు రావడంతో ప్రారంభమైన తిరుగుబాటు, వేగంగా ఉత్తర భారతం మొత్తానికి నిస్తరించింది. మీరట్, ఝాన్సీ, కాన్పూర్, లక్నోలు తిరుగుబాటు తలెత్తిన ముఖ్య ప్రాంతాలు. బ్రిటిష్ వారు మొదట వేగంగా స్పందించనప్పటకీ, తరువాత తీవ్రమైన బల ప్రయోగంతో తిరుగు బాటుని అణచి వేసేందుకు యత్నించారు. వారు క్రిమియన్ యుద్ధంలో పాల్గొన్న పటాలాలనీ, చైనా వెళ్ళేందుకు బయలు దేరిన ఐరోపా పటాలాలని తిరుగు బాటును అణచి వేసేందుకు వినియోగించారు. తిరుగుబాటు దారుల ప్రధాన సైన్యానికి, బ్రిటిష్ వారికీ ఢిల్లీకి దగ్గరలోని బద్-కీ-సరై లో యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో బ్రిటిష్ సైనికులు మొదట తిరుగుబాటు దారులను ఢిల్లీకి పారద్రోలి తరువాత ఢిల్లీని ఆక్రమించారు. ఢిల్లీ ఆక్రమణ జూలై 1న ప్రారంభమై ఆగస్టు 31 న పూర్తయింది. ఒకవారం పాటు అడుగడుగునా వీధిపోరాటం జరిగింది. అయితే తిరుగుబాటు దారుల మీద బ్రిటీష్ వారు విజయం సాధించి నగరాన్ని తిరిగి ఆక్రమించారు. జూన్ 20న గ్వాలియర్లో చివరి ముఖ్య పోరాటం జరిగింది. ఈ పోరాటంలో రాణీ లక్ష్మీబాయి మరణించింది. ఆయితే చెదురు ముదురు పోరాటాలు 1859 లో తిరుగుబాటు దారులను పూర్తిగా అణచివేసే వరకూ జరిగాయి. నానా సాహిబ్, రావ్ సాహిబ్ పరివారము, తాంతియా తోపే, రాణీ ఝాన్సీ లక్ష్మీబాయి, కున్వర్సింగ్, బీహారులోని రాజపుత్ర నాయకుడైన జగదీష్ పూర్, ప్రాణ్ సుఖ్ యాదవ్ మరియూ రెవారి తదితరులు బ్రిటిష్ వారిని ఎదిరించారు. 1857 తిరుగుబాటు భారతదేశ చరిత్రలో ఒక ముఖ్య మలుపు. బ్రిటిషు వారు ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలనను రద్దుచేసి విక్టోరియా రాణి పరిపాలనను ప్రవేశ పెట్టారు. భారత పాలనా వ్యవహారాలను చూసుకోవటానికి వైస్రాయిని నియమించారు. ఈవిధంగా భారత దేశం నేరుగా బ్రిటిషు పాలనలోకి రావడానికి తిరుగు బాటు కారణ భూతమయింది..

# ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను ప్రభుత్వం మంజూరు చేయాలి





**మే 9,(ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను ప్రభుత్వం మంజూరు చేయడంలో అలసత్వం చూపుతోందని ,2023 నుంచి అమలులోకి రావలసిన 12వ పిఆర్సి కమిషన్ నియామకం జరపాలని, మధ్యంతర భృతి30% వెంటనే ప్రకటించాలని ,11వ పిఆర్సి బకాయిలు వేల కోట్ల రూపాయలు మంజూరు చేయాలని, పెండింగ్ డి.ఎ లు విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నా కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారు ఎస్ వెంకట ముని మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆరు రకాల పాఠశాల నెలకొల్పితే ప్రస్తుత ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాలల ప్రవేశపెట్టి విద్యా వ్యవస్థను గందరగోళంలోకి నెట్టిందని అన్నారు, కొత్త విధానంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో మూడు నాలుగు ఐదు తరగతులను విలీనం చేస్తే ఈ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ఒకటి రెండు తరగతులను కూడా వి లీనంచేసే ప్రయత్నాలు చేస్తోంది అని చెప్పారు. అదే గ్రామంలో అదనంగా ఫౌండేషన్ పాఠశాల పేరుతో ఒకటి రెండు తరగతుల కోసం ప్రత్యేకంగా బడిని కొనసాగిస్తామని చెప్తుంది. ఇది పూర్తిగా అశాస్త్రీయమైన ధోరణి. దశాబ్దాల నుంచి గ్రామంలో కొనసాగుతూ వస్తున్న ప్రాథమిక పాఠశాల ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు ను కొనసాగించాలి అని కోరారు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు, ఆపై విద్యార్థుల సంఖ్య పెరిగే కొద్దీ ఉపాధ్యాయుల సంఖ్యను పెంచుకుంటూ మోడల్ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలి అని వాటిలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ (పీఎస్ హెచ్ఎం) పోస్టు ఇవ్వాలి అని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి కూడా ఒక్కొక్క రకమైన పాఠశాలకు ఒక్కో విధానం సరైనది కాద నీ, ప్రాథమిక పాఠశాలలకు పూర్వ ప్రాథమిక విద్యను అను సంధానించాల నీ, ప్రాథమికోన్నత పాఠశాలలో కొనసాగుతున్న చోట ఆరు ఏడు తరగతులు ఉన్నచోట నాలుగు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 6 7 8 తరగతిలో ఉన్నచోట ఆరు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు విధానాన్ని కొనసాగించాలని, పెరిగిన జనాభాకు అనుగుణంగా మునిసిపాలిటీ కార్పొరేషన్ మరియు నూతనంగా వెలిసిన ఆవాస ప్రాంతాలలో పాఠశాలలను ఏర్పాటు చేయాలని, జాతీయ విద్యా విధానము మరియు విద్య హక్కు చట్టంలో పేర్కొన్న మేరకు అన్ని పాఠశాలల్లో మాతృభాష మాధ్యమాన్ని కొనసాగించాలని, సిపిఎస్ జిపిఎస్ రద్దుచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం గారు మాట్లాడుతూమెమో నెంబర్ 57 ప్రకారం 2003 డీఎస్సీ వారికి వెంటనే ఓపిఎస్ అమలు చేయాలని, 12వ పిఆర్సి కమిషన్ వెంటనే నియమించి ఐ.ఆర్30% ప్రకటించాలని, 11వ పిఆర్సి బకాయాలతో పాటు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన అన్ని రకాల ఆర్థిక బకాయిలను చెల్లించాలని, ఎం టి ఎస్ టీచర్లను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకటాద్రి గారు మాట్లాడుతూ పాఠశాలలో మాతృభాష అనేది ఒక జాతి ఆత్మ వంటిది దానిని పూర్తిగా ఎత్తివేసే ప్రజాస్వామ్యంలో భాషాభిమానులు మాతృభాషా ప్రేమికులు ఖండించాలి. అదే సందర్భంలో మైనార్టీ భాషలైన ఉర్దూ కన్నడ తమిళ ఒరియా భాషలకు రక్షణ కల్పించాలి. ఆయా మాధ్యమాలను కొనసాగించాలనీ, పాఠశాలలో తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భువనేశ్వరి, లక్ష్మమ్మ, మదన్మోహన్, గోపాల్, చెంచు రాజా షేక్, లక్ష్మీనారాయణ, శ్రీధర్, జయరామయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఉగ్రవాదం అంతానికి సిపిఎం సహకరిస్తుంది...

# ఉద్రిక్తతల నివారణకు చర్యలు చేపట్టాలి

**రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల ఎత్తుగడలను కేంద్ర కమిటీలో చర్చిస్తాం**



**మే 9,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** దేశ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు తగ్గించి సాధారణ జనజీవన పరిస్థితి పునరుద్ధరణకు, శాంతి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని సిపిఎం జాతీయ ప్రధానకార్యదర్శి ఎంఎ బేబీ పిలుపునిచ్చారు. ఆయన శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో దేశ రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తీవ్రవాదుల అణచివేతకు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమ య్యిందని తెలిపారని, తీవ్రవాదుల అణచివేత కార్యక్రమం విజయవంతమైనందున దేశ సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు తగ్గించే దిశగా కేంద్రం చర్యలు చేపట్టాలని ఎంఎ బేబీ కోరారు. అదే సమయంలో సరిహద్దులో ఒక వేళ పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు పాల్పడితే అందుకు దీటుగా బదులిచ్చేలా మిలిటరీ పరమైన కార్యాచరణకు కేంద్ర ప్రభుత్వం సమయానుకూలంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ పేరుతో అమాయకుల ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తీవ్రవాదం అంతానికి, పెహల్గాం హంతకులను అప్పజెప్పడానికి పాకిస్తాన్ పై వివిధ వేదికల ద్వారా వత్తిడి తీసుకురావాలని అన్నారు. కులగణన కేవలం బీహార్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం ప్రకటించిందన్న భావన ప్రజల్లో ఉందని తెలిపారు. కేంద్రం కులగణన చేపట్టేందుకు అవసరమైన మార్గదర్శకాలు ఇప్పటి వరకు ప్రకటించకపోవడం దీనిని బలపరుస్తోందని తెలిపారు. కేవలం కులగణనతో సమస్య పరిష్కారం కాదని, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి తదితర స్థితిగతుల అధ్యయనం కూడా కలిపి సమగ్ర సర్వేగా చేస్తే ప్రజల వాస్తవ పరిస్థితి క్షేత్ర స్థాయిలో తెలుసుకోవడానికి వీలవుతుందన్నారు. ఈ కులగణన సమగ్ర సామాజిక సర్వేగా చేపట్టాలని, అందుకు అవసరమైన మార్గదర్శకాలను రూపొందించాలని డిమాండు చేశారు. రానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో సిపిఎం దీనిపై చర్చ లేవనెత్తనుందని తెలిపారు. రానున్న అక్టోబర్ నెలలో నిర్వహించనున్న బీహార్ ఎన్నికల పోరులో బిజెపి నాయకత్వంలోని ఎన్డీఎ మతతత్వ రాజకీయ పార్టీలను ఎదుర్కొనేందుకు ఒక విశాల ప్రాతిపదికన ప్రజాస్వామ్య అభ్యుదయ రాజకీయ శక్తులతో కలసి వామపక్ష పార్టీలు "మహాకూటమిగా పని చేయనున్నాయని పేర్కొన్నారు. ఇదే విషయమై ఇటీవల బీహార్ రాష్ట్ర పర్యటనలో ఆర్జెడి నేత తేజస్వీ యాదవ్ తో సమావేశమై చర్చించినట్లు చెప్పారు. అలాగే బిహార్ లోని సిపిఐ ఇతర వామపక్ష నాయకులతో కూడా ఎత్తుగడలపై మాట్లాడినట్లు తెలిపారు. ప్రజలు మతతత్వ శక్తుల ఆకర్షణీయ విధానాలకు మోసపోకుండా ఐక్యత, అభివృద్ధి, మత సామరస్యం కోసం కృషి చేసే పార్టీలకు మద్దతివ్వాలిని పిలుపునిచ్చారు. రానున్న కాలంలో కేరళ తమిళనాడు పాండిచ్చేరి పశ్చిమ బెంగాల్ అస్సాం రాష్ట్రాలలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాము కేంద్ర కమిటీ సమావేశంలో చర్చించి ఎన్నికల ఎత్తుగడలను రూపొందిస్తామని బేబీ వివరించారు. తమిళనాడు మదురైలో నిర్వహించిన 24వ మహాసభల్లో తాను ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యానని, అనంతరం దక్షణాది ఉత్తరాది రాష్ట్రాల్లో పార్టీ. 'నాయకులను కలుసుకుని వారితో స్థానిక విషయాలపై చర్చిస్తూ పర్యటిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు రాష్ట్రాలల్లో పర్యటించానని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లోని రాష్ట్ర కమిటీ సమావేశాల్లో పాల్గొనేందుకు తిరుపతికి వచ్చానని తెలిపారు. 24వ పార్టీ అఖిలభారత సమావేశాల్లో దేశ అభివృద్ధికి, సమైక్యతకు, సమగ్రతకు ముప్పు కలిగించేలా పెచ్చరిల్లుతున్న మతతత్వ శక్తులను ఎదుర్కొనే ప్రధాన లక్ష్యంతో సిపిఎం పోరాటాలు చేయాలని తీర్మానించి నట్లు తెలిపారు. గ్రామీణ పేదలు, పట్టణ పేదలు రైతులు, కార్మికులు, దళితులు, ఆదివాసీలు అన్ని వర్గాలను చైతన్య పరిచేలా ఉద్యమిస్తామని చెప్పారు. ప్రస్తుతం బాలల మీద కూడా గణనీయమైన మతతత్వ పోకడలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీరిని చైతన్య పరిచేందుకు బాలల సంఘాల కార్యక్రమాలపై కూడా కేంద్రీకరించి పని చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వి. నాగరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి పాల్గొన్నారు.

## చిన్న వయసులో గర్భం దాల్చడం వలన మాత శిశు మరణాలు సంభవిస్తాయి.



పోడూరు మే 9 ప్రజాజ్యోతి న్యూస్ : ఐసిడిఎస్ పాలకొల్లు ప్రాజెక్టు, పోడూరు మండలంలో అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల కిషోరి బాలికలకు కిశోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.శుక్రవారం కవిటం సచివాలయం నందు ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ ఇందిరా ఆధ్వర్యంలో కిషోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి సుజాతరాణి హాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన కిషోరి బాలికలకు సిహెచ్ ఇందిరా, సుజాత రాణి, పలు విషయాలను తెలియజేశారు, వాటిలో భాగంగా సెషన్ త్రీ లో బాల్య వివాహాలు వలన కలిగే దుష్ప్రభాలను గూర్చి, బాల్య వివాహాలు వలన వచ్చే తీవ్రమైన ఆరోగ్య సమస్యలను గురించి, మరీ ముఖ్యంగా చిన్న వయసులో గర్భం ధరించడం వల్ల మాత మరియు శిశు మరణాలకు దారితీస్తుందని తెలియజేశారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరాలు, కచ్చితంగా నిండాలని తెలిపారు. బాల్య వివాహాలు నిషేధ చట్టం 2006 లోని సెక్షన్ 9 ప్రకారం, మైనర్ బాలికను వివాహం చేసుకున్న వరుడికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధించవచ్చని బాలల హక్కుల లింగ వివక్షత, ఫోక్సు చట్టం 2012 విద్య యొక్క ప్రాముఖ్యతను, ఆరోగ్యం పోషకాహారం గురించి తెలియజేసి కిషోరి బాలికలు ఆత్మస్థైర్యం పెంచుకోని ఉన్నత స్థానాలకు వెళ్లాలని సూచించారు. సెల్ ఫోన్లు ఎక్కువగా ఉపయోగించకూడదని వాటి వల్ల కలిగే దుష్ప్రభాలను గురించి తెలియజేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు కె మోహనరాణి, జి హేమ తులసి, జి ఎం ఎస్ కె, ఏఎన్ఎం, అంగన్వాడి కార్యకర్తలు, కిషోరి బాలికలు, డి సి పి యు ఆఫీసర్ మమతా శ్రీతదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ కాలువల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**





**మే 9,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** నగరంలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను, అఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. నగరంలోని కొర్లగుంట ఆరోగ్య ఫార్మసీ వద్ద, కరకంబాడి మార్గంలోని సిపిఆర్ అపార్ట్మెంట్ వద్ద, రామానుజ కూడలి నుండి శంకరంబాడి కూడలి వరకు పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను స్మార్ట్ సిటీ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, ఆప్కాన్స్ సంస్థ ప్రతినిధులతో కలసి శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ కాలువల వలన ప్రజలకు, వాహన చోదకులకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు సమన్వయం చేసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అలాగే గరుడ వారధి డివైడర్ల మధ్యలో ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటాలని, అలాగే పూల మొక్కలు కూడా ఎక్కువగా నాటి సుందరంగా ఉండేలా చూడాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, డి.ఈ.లు రాజు, ఏసిపి లు బాలాజి, మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, ఆప్కన్స్, ఏఈకాం ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## ఫిర్యాదులను స్వీకరించిన ఎమ్మెల్యే సత్య ప్రభ

**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం**



**ప్రజా జ్యోతి రిపోర్టర్ బీఎస్సీ ప్రసాద్** శంఖ వరం ( మండలం)లో శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ప్రజా దర్బార్ నిర్వహించి, ప్రజల నుండి గ్రీవెన్స్ సంబంధించిన అర్జీలు స్వీకరించారు.. గ్రీవెన్స్ లో ప్రజలు వారి వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు... పెన్షన్లు, రేషన్ కార్డులు, సౌకర్యాలు మరియు మౌలిక సదుపాయాల అయిన రోడ్లు, నీరు, విద్యుత్, మరియు ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా ఇచ్చారు.. వారి నుండి ఫిర్యాదులను స్వీకరించిన ఎమ్మెల్యే సత్య ప్రభ సంబంధిత అధికారులను పిలిచి , వారితో ఆ సమస్యల గురించి మాట్లాడి, తక్షణమే వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.., అధికారులు అందరూ ఫిర్యాదుల పట్ల జవాబుదారీతనంగా బాధ్యత ఉండాలని అన్నారు .. కార్యక్రమంలో పెద్ద సంఖ్యల ఎన్డీఏ కూటమి శ్రేణులు పాల్గొన్నారు

## భారత దేశ త్రివిధ దళాలకు అమ్మవారి అనుగ్రహం ఉండాలని లక్ష పుష్పార్చన





**గుంతకల్లు మే 9 (ప్రజా జ్యోతి):** శుక్రవారం గుంతకల్లు వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో భారత దేశ త్రివిధ దళాలు మరియు సైన్యం సంపూర్ణ ఆయురారోగ్యలతో ఉండాలని,యుద్ధ వేళలో తమ శక్తి యుక్తులు ప్రదర్శించడానికి అమ్మవారు అనుగ్రహించాలని, అన్నివేలా విజయం సాధించాలని భారత దేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందించాలని లక్ష పుష్పార్చన కార్యక్రమం చేసి అమ్మవారిని ప్రార్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దైవ స్వరూపంగా భావించే కల్లులో కల్తీనా



**గార్లదిన్నె మే 9 ప్రజా జ్యోతి న్యూస్:** గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో గల కల్లు దుకాణాలలో దైవ స్వరూపంగా భావించే కల్లును ఎన్నో రకాల రోగాలకు వైద్య రూపంలో విరుగుడుగా ఉపయోగపడుతుందన్న విషయం మనందరికీ తెలిసిందే అలాంటి కల్లును కూడా కల్తీ చేసి వ్యాపారంగా మార్చుకొని సొమ్ము చేసుకుంటున్నారే తప్ప ప్రజల ఆరోగ్యాల పట్ల గాని కనీస శుభ్రతల పట్ల గాని ఎటువంటి చర్యలు తీసుకోకుండా కనీస శుభ్రత చర్యలు కూడా పాటించకుండా సొమ్ము చేసుకోవడంలో వ్యాపారస్తులు మునిగితేలాడుతున్నారు అన్న ఆరోపణ గట్టిగానే వినిపిస్తోంది ఇది ఇలా ఉండగా చాలావరకు కల్లును విక్రయించే దుకాణాలలో కల్లును పార్సల్ చేయడం కోసం ఒకసారి వాడి పడేసిన వాటర్ బాటిల్స్ ను గుజురి వ్యాపారస్తుల ద్వారా విక్రయించి రీసైకిల్ కూడా చేయనటువంటి బాటిల్స్ ను ఉపయోగించి ప్రజల ప్రాణాలతో చెలగాటాలాడుతు మరి కొన్ని కల్లు దుకాణాలలో మత్తు కోసం డ్రగ్స్ కల్లులో కలిపి విక్రయిస్తున్నారన్న అన్న ఆరోపణ గట్టిగానే వినిపిస్తోంది

# లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు కష్టాలు - కార్పొరేట్లకు లాభాలు





**బద్వేల్ మే 9 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలో శుక్రవారం నాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంత ఉద్యోగుల సభా భవనం నందు ప్రాంతీయ సదస్సు కె.నాగేంద్రబాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర పూర్వం బ్రిటిష్ వారితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం మోడీ మతోన్మాద ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చిందని,ఈ లేబర్ కోడ్ల వల్ల కార్పొరేట్ల లాభాలు పెరిగి, కార్మికులు ఏ హక్కులు లేని బానిసలుగా మారిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్రానికి ముందుగాని, తర్వాత గాని వచ్చిన కార్మిక చట్టాలు ఏవి కూడా ఏ ఒక్కరి దయాదాక్షిన్యాలతో వచ్చినవి కాదని,వేలాది మంది కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న హక్కులని గుర్తు చేశారు. రైతాంగ నల్ల చట్టలతో రైతులను,4 లేబర్ కోడ్ల తో కార్మికులను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు కరోనా సంక్షోభాన్ని, ఉగ్రవాద సంక్షోభ పరిస్థితులను మోడీ మతోన్మాద ఎజెండాను అమలుపరిచేందుకు, కార్పొరేట్ శక్తులను సంతృప్తి పరిచేందుకు వాడుకుంటుందని విమర్శించారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలకు సమ్మెల ద్వారా కట్టడి చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకింగ్, ఎల్ఐసి, పోస్టల్, బిఎస్ఎన్ఎల్ పాల్గొంటున్నారని, ప్రభుత్వ పథకాలలో పనిచేసే ఉద్యోగులు, అసంఘటిత కార్మికులు అందరూ కూడా సమ్మెను బలపరచడం ద్వారా మోడీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, యుటిఎఫ్ మండల నాయకులు దేవానందం, మస్తాన్, ఆవాజ్ పట్టణ అధ్యక్షులు అన్వర్ భాష, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ కార్యదర్శి పి.సి కొండయ్య, మున్సిపల్ యూనియన్ నాయకులు శివకుమార్, హరి, శ్రీనివాసులు ,సత్యరాజు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్ష -కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఆదిల్, సిఐటియు నాయకులు నాగార్జున, రాయప్ప, చేతి వృత్తుదారుల సంఘం నాయకులు సుబ్బరాయుడు. మహిళా సంఘం నాయకురాళ్లు మస్తాన్ బీ,కైరూన్, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోరుతూ
# మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

**బద్వేల్ మే 9 (ప్రజా జ్యోతి న్యూస్)** మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కడప జిల్లా బద్వేల్ లో జయప్రదం చేయాలని కోరుతూ ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ సార్వత్రిక సమ్మె అన్ని రంగాలలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం ధరలకు అనుగుణంగా 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తుందని తెలిపారు. కార్మిక చట్టాలు బలంగా ఉన్నప్పుడు కూడా కార్మికులకు అరకొరగా మాత్రమే న్యాయం జరిగేవని, ఇప్పుడు 44 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్స్ తీసుకురావడంతో కార్పొరేటు యాజమాన్యాలకు అనుకూలంగా చట్టాలు చేయడంతో కార్మికులు బానిసల కంటే దారుణమైన పరిస్థితుల్లోకి నెట్టబడతారని హెచ్చరించారు. హైర్ %డ% ఫైర్, ఫిక్సిడ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్, అప్రెంటీస్ విధానాల ద్వారా కార్మికుల శ్రమ దోపిడీని కార్పొరేట్ యాజమాన్యాలకు దోచిపెట్టేందుకే మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చిందని గుర్తు చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే యాజమాన్యాలపై విధించే శిక్షలను తొలగించి, రాజ్యాంగబద్ధంగా పోరాడే కార్మికులపై క్రిమినల్ చర్యలు తీసుకునేలా చట్టాలను మార్పులు చేయడాన్నీ కార్పొరేట్ పెట్టుబడిదారుల లాభలకోసమేనని విమర్శించారు. పెట్టుబడిదారి ఆర్థిక సంక్షోభాన్ని సామాన్య ప్రజలపై, కార్మికులపై బలవంతంగా రుద్దేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను మే 20 న సమ్మెలో కార్మికులు సంఘాలతో నిమిత్తం లేకుండా భారీగా పాల్గొనడం ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మే10 వ తేదీ లోపు యాజమాన్యాలకు, అధికారులకు సమ్మె నోటీసులు అందించాలని, మే11వ తేదీన బద్వేల్ విస్తృత సమ్మె సదస్సును, మే15న రౌండ్ టేబుల్ సమావేశం మే17,18 స్కూటర్ ర్యాలీలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కార్యదర్శి నాగేంద్ర. యూనియన్ అధ్యక్షులు చంచయ్య. కోశాధికారి నాగరాజు. రెడ్డయ్య. శేఖర్. సుధాకర్. వెంకటేష్. హరి. సుబ్బు తదితర కార్మికులు పాల్గొన్నారు.



# జవాన్ మురళి నాయక్ వీరమరణం దేశానికి రాష్ట్రానికి గర్వకారణం
## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్

గుంతకల్లు మే 9 (ప్రజా జ్యోతి): ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గడ్డం తాండ పంచాయతీ కల్లి తాండా గ్రామానికి చెందిన మురళి నాయక్ చూపిన ధైర్య,సాహసాలు మన దేశానికి మన రాష్ట్రానికే గర్వకారణం.ఐదుగురిని మట్టుబెట్టి నెలకొరిగిన సీమ సింహం,కశ్మీర్ అంతర్జాతీయ సరిహద్దు రేఖలో కాల్పులకు తెగబడిన పాక్ సైనికులను భారత ఆర్మీ తిప్పికొడుతున్న తరుణంలో..ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఓ యువజవాన్ వీరమరణం పొందాడు. ఐదుగురు శత్రువులను హతమార్చిమరీ ప్రాణం వదిలాడు. ఈ సమాచారంతో దేశవ్యాప్తంగా భారతీయులు విషాదంలో మునిగిపోయారు. జై జవాన్ అంటూ నినదించా రు.వివరాలు ఇలా ఉన్నాయి. ఆపరేషన్ సిందూర్ లో ఉగ్ర మూకల స్థావరాలను భారత సైన్యం మట్టుబెట్టిన స్థితిలో పాక్ సైన్యం ఉక్రోశంతో పూంచ్ జిల్లాలోని ఎల్ ఓసీలో కాల్పులకు తెగబడింది. సుమారు 15 మంది పౌరుల ను పొట్టన పెట్టుకుంది. ఇక పాక్ సైనికులకు తగిన బుద్ధి చెప్పటానికి భారత ఆర్మీ కూడా కాల్పులు చేపట్టింది. ఈ కాల్పుల్లో ఎఫ్టీ రెజిమెంట్ లాన్స్ నాయక్,దినేష్ కుమార్ నేలకొరిగారు.శుక్రవారం ఈ కాల్పులు కొనసాగాయి. ఈ కాల్పుల్లో శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలానికి చెందిన కల్లి తండాకు చెందిన మురళి నాయక్ ( 25) వీరమరణం పొందారు. ఈ పరస్పర కాల్పుల్లో ఐదుగురు పాక్ ముష్కరులను చంపి మరీ మురళి నాయక్ వీరమరణం



అయినారు . 2022 అగ్నివీర్ ద్వారా ఆర్మీ కి ఎంపికయ్యా డు.నాసిక్,పంజాబ్ ల్లో పని చేశాడు. యుద్ధం కారణంగా జమ్మూ కశ్మీర్ కు బదిలీపై వెళ్లాడు.గురువారం భారత్ పై పాక్ సైనికులు కాల్పులకు తెగబడ్డారు.పాక్ సైనికులను తిప్పికొట్టే ప్రయత్నంలో మురళి నాయక్ ప్రాణాలు కోల్పోయారు.యుద్ధంలో మురళి నాయక్ యుద్ధంలో చూపిన ధైర్య సాహసాలు రాష్ట్రానికి గర్వకారణమని కాన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీరి కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకోవాల ని సిపిఐ పార్టీగా కోరుచున్నాం మన జవాన్ మురళి నాయక్ వీర మరణానికి సిపిఐ రాష్ట్ర సమితి తరపున ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ వీరి కుటుంబ సభ్యులకి సానుభూతి తెలియజేశారు.

## గుంతకల్ బార్ అసోసియేషన్ ఎన్నికలలోఅధ్యక్షుని
# స్థానానికి ఏ జి పి, హేమాద్రిపై బి. జయరాం విజయం

**గుంతకల్లు మే 9 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుని స్థానానికి ఏ జి పి హేమాద్రి, జయరాం పోటీపడ్డారు. మొత్తం 92 ఓట్లు పోలు కాగా 6 ఓట్ల మెజార్టీతో ఏజిపి హేమాద్రిని ఓడించారు. అలాగే బారసోసియేషన్ సెక్రటరీ స్థానానికి శ్యామల,రమేష్ పోటీ చేసి 35 ఓట్ల మెజార్టీతో బి రమేష్ విజయం సాధించారు. అలాగే వైస్ ప్రెసిడెంట్ ఎస్.వెంకటేశ్వర్లు, కోశాధికారి చంద్రశేఖర్, స్పోర్ట్స్ సెక్రటరీ తిమ్మప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎలక్షన్ ఆఫీసర్ గా సి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎలక్షన్ ఆఫీసర్ గా వీర వరప్రసాద్ డిక్లరేషన్ అందించారు. అధ్యక్షులు కార్యదర్శులు విజయం సాధించినందుకు న్యాయ వాదులు స్వీట్లు పంచి వారిని న్యాయవాదులు పూలదండలు శాలువాతో ఘనంగా సన్మానించారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు





జడ్జి మంజుల మేడం కలిసి పరిచయ కార్యక్రమం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదు లు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, మహమ్మద్ యూనిస్, వి.నాగరాజు,ఈదురువలి, సి.గోపాలకృష్ణ,జై.సురేష్ కుమార్, ధనుంజయ,నాగశేషు,చెన్నకేశవులు,ఆర్ బడేసాబ్, వెంకట్ నాయుడు, రవి కిరణ్, తదితర న్యాయ వాదులు న్యాయవాదులకు అభినందనలు తెలిపి విజయోత్సవంలో పాల్గొన్నారు.

## గంగమ్మకు భక్తి ప్రపత్తులతో సారె సమర్పణ...





**మే 9,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. నాలుగో రోజు ఉదయం అమ్మవారికి ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్ల ఆధ్వర్యంలో సారు సమర్పించారు అంతకమునుపు. స్థానిక పెద్ద గంగమ్మ ఆలయం వద్ద నుంచి కళాకారులు వివిధ రకాల వేషాలతో డప్పుల మోతలతో నృత్యాలు చేసుకుంటూ గంగమ్మ ఆలయం వద్దకు చేరుకొని అమ్మవారికి సారు సమర్పించి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీ రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డిలు మాట్లాడుతూ తిరుపతి గ్రామ దేవత గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై మెండుగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఏడాది అమ్మవారికి సారిన సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని తెలియజేశారు. అమ్మవారి దీవెనలతో సకాలంలో వర్షాలు కురిసి రాష్ట్ర దేశం సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు శాంబోలా హరినాథ్, కే ఎన్ రాజా, దీపక్ యాదవ్, సుబ్రహ్మణ్యం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గంగాధర్, జయంత్ కుమార్, చంగల్ రాయలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ పథకం
## పనుల్లో నకిలీ కూలీలు.



**మే.9 ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్.శంకర్** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినజాతీయ ఉపాధి హామీ పనులకు ఎవరు అర్హులు.ఎవరు అనర్హులు పనులు ఎవరికి కల్పించాలి.ఎవరికి పనులు కల్పించకూడదు అనేది పక్కన పెట్టి. కొందరు ఉపాధి హామీ అధికారులు ఇష్ట రాజ్యాంగ అనహర్లకు పనులు కల్పించి పెంచి పోషిస్తున్నారని తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు ఆరోపిస్తున్నారు ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు సోవేరి సుబ్బారావు. జన్ని చిట్టిబాబు.పాంగి రవీంద్ర . పాంగి భీమన్న. తదితరులు శుక్రవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ గిరిజనులు వ్యవసాయం. కూలి పనుల మీదే ఆధారపడిజీవనం సాగిస్తారు. అటువంటిది ఉపాధి లేని వారికి పనులు కల్పించకుండ ఉద్యోగులు వ్యవహరిస్తూ అవినీతి.అక్రమాలకు చొరవ చూపడం చాలా బాధాకరమైన విషయమని నాయకులు స్పష్టం చేశారు. ఇప్పటికైనా అధికారులు పనితీరు మార్చుకొని గిరిజన కూలీలకు సహకరించాలని వారు కోరారు.

## కిశోర బాలికల సాధికారత అందరి బాధ్యత:జిల్లా
## బాలల సంరక్షణ సమితి రమాదేవి



**గుంతకల్లు మే 9 (ప్రజాజ్యోతి):** కిశోర బాలికల సాధికారత అందరి బాధ్యత అని జిల్లా బాలల సంరక్షణ సమితి రమాదేవి,ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ బి. పుష్పవతి అన్నారు.కిషోర్ బాలిక సమగ్రాభివృద్ధికి చర్యలు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఎం. నాగమణి మరియు గుత్తి ప్రాజెక్ట్ సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు శుక్రవారం గుంతకల్లు పట్టణంలోని గుంత బావి వీధి సెక్షన్ 3 అంగన్వాడి కేంద్రంలో కిశోర వికాసం పునరుత్పత్తి బిబాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు కిషోర్ బాలికలను నిర్దేశించి ప్రాజెక్టు ఐ సి డి ఎస్ సూపర్వైజర్ బి.పుష్పవతి మండల స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ సమితి రమాదేవి పాల్గొని మాట్లాడుతూ కిషోర్ బాలికలు వ్యక్తిగత శుభ్రత పాటించి పౌష్టికహారం తీసుకోవాలని,వేసవి సెలవుల దృశ్య దశలవారీగా అవగాహ న సదస్సులు మే రెండవ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుం దని, కిషోర్ బాలికలు వేసవి సెలవుల్లో నిర్వహించాల్సిన అవగాహన కార్యక్రమాలపై వివరిస్తూ బాల్యవివాహాలు, రుతుక్రమం, పరిశుభ్రత, బాలల హక్కులు,పోషణ ఆరోగ్యం లింగ సమానత్వం, విద్య ఆవశ్యకత, నైపుణ్యా భివృద్ధి ఉపాధి అవకాశాలు, తదితరాంశాలపై అవగాహన కల్పిస్తూ వివరించారు.ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ సావిత్రి,అంగన్వాడి వర్కర్లు మహాలక్ష్మి,ఏఎన్ఎం మేరీ, ఆర్ పి పర్వీన్ బేగం కిషోర్ బాలికలు పాల్గొనడం జరిగినది.

# తిరుమలలో భద్రతాబలగాల మాక్ డ్రిల్





**మే 9,(ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** ఆపరేషన్ సిందూర్ తో పాక్ వెన్నులో వణుకు పుట్టించారు భారత సైనికులు. తిలకాన్ని కోల్పోయిన ఆడ పడుచులకు పాక్ ఉగ్ర మూకల రక్తంతో నెత్తుటి తిలకం దిద్ది ఆపరేషన్ సింధూర్ తో భారత్ సత్తాను చాటారు. దీంతో తోక ముడిచిన పాక్%ా%. పలు ప్రాంతాల్లో కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. గుంట నక్కలా నక్కి దొంగ దెబ్బ తీయాలనే ఆలోచన చేస్తే దీటుగా ఎదుర్కొనే విధంగా తిరుమలలో సైతం మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ నేపద్యంలో దేశంలోని పలు ప్రముఖ పుణ్యక్షేత్రాలను కేంద్ర రక్షణ శాఖ అప్రమత్తం చేసింది. మూడంచెల భద్రత కలిగిన టీటీడిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రక్షణ దళాలు అప్రమత్తం అయ్యాయి. టీటీడీ విజిలెన్స్ తో పాటు%ా%. పోలీస్, ఎస్పీఎఫ్, అక్టోపుస్, స్టేట్ ఇంటిలిజెన్స్ అధికారులు తిరుమలను జల్లెడ పడుతున్నారు. ఆక్టోపస్, టీటీడీ విజిలెన్స్,పోలీస్ శాఖ సంయుక్తంగా మాక్ డ్రిల్ ను ఏకకాలంలో మూడు ప్రాంతాల్లో నిర్వహించాయి. శ్రీవారి ఆలయం ముందు ఉన్న అఖిలాండం, జీఎన్సీ టోల్ గెట్, షాపింగ్ కాంప్లెక్స్ వద్ద మాక్ డ్రిల్ నిర్వహించారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్, సివిల్ పోలీసులు, అక్టోపుస్ దళాలు ఏకకాలంలో తనిఖీలు నిర్వహిస్తున్నామని డీఎస్పీ విజయ్ శేఖర్ తెలిపారు.



## గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేయడం జరిగినది

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నబి రసూల్

**ప్రజా జ్యోతి తుగ్గలి :** తుగ్గలి మండల పరిధిలోని ఎద్దులదొడ్డి గ్రామం నందు గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలించడం జరిగినది ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమేష్ గారు అధ్యక్షత వహించారు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నబి రసూల్ వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి పార్టీ నాయకులకు గత ప్రభుత్వం వైసీపీ నాయకులకు గ్రామీణ హామీ పనులు నిధులను నిర్మియోగం చేశారని ఉపాధి హామీ పథకం కింద ఇప్పటిదాకా బకాయి బిల్లులను చెల్లించాల్సినటువంటి బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం సొంత ఖజానాలకు వాడుకోవడం సరైనటువంటి పనిముట్లు కూడా కల్పించలేక ఎంతోమంది రైతులకు వలసలు నివారించాలని ఎన్నో సందర్భాల్లో అధికారులు రాజకీయ నాయకులు రాజకీయ అస్త్రంగా వాడుతున్నారు తప్ప ప్రజలకు ఎటువంటి పనిచేయడంలో ఉపాధి హామీ పథకం నిలబెట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అదేవిధంగా 307 రూపాయలు రోజువారి కూలీని పెంచాలని వారి డిమాండ్ చేయడం జరిగినది తక్షణమే దీనిపై పోరాడడానికి సమాధానం కావాలని వారు పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామనాయుడు నాగరాజు ఫీల్డ్ అసిస్టెంట్ రవి ఏఐవైఎఫ్ నాయకులు షరీఫ్ మల్లన్న భద్ర తదితరులు పాల్గొన్నారు



# హత్యకు కారణం అక్రమ సంబంధం!

## చామలపల్లిలో కత్తితో మెడ నరికి చంపిన ముద్దాయి అరెస్టు

**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర చామలపల్లి, తేదీ 8 మే 2025:** చామలపల్లి గ్రామంలో ఒక ఘోరమైన హత్య జరిగింది. ఈ ఘటనలో తొత్తడి ప్రసాద్ (వయసు 35) అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన నడుపురి మురళి (40) కత్తితో మెడ నరికి చంపాడు. హత్య జరిగిన తర్వాత మురళి మోటార్ సైకిల్పై పారిపోయాడు.

**ఘటన వివరాలు:**

7 మే సాయంత్రం చామలపల్లిలో ఈ హత్య జరిగింది. తొత్తడి బాలకృష్ణ (హత్యకు గురైన ప్రసాద్ సోదరుడు) ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ప్రాథమికంగా, హత్యకు కారణం మురళి భార్యకు మృతుడైన ప్రసాద్తో అక్రమ సంబంధాలు ఉండే అనుమానం తో మురళి ప్రతీకారంగా ఈ ఘటనను నిర్వహించినట్లు తెలిసింది.

**పోలీసుల చర్య:**

ఘటన తర్వాత మురళి విశాఖపట్నం వైపు మోటార్ సైకిల్పై పారిపోతున్న సమాచారం మేరకు, పోలీసులు రెండు మధ్యవర్తులతో కలిసి పోతనపల్లి జంక్షన్ వద్ద అతన్ని అరెస్టు చేశారు. అతని నుండి హత్యలో ఉపయోగించిన కత్తి మరియు మోటార్ సైకిల్ను జప్తు చేసారు. ప్రస్తుతం మురళిని రిమాండ్ కు తరలించారు.

**తదుపరి విచారణ:**

ఈ కేసులో మరిన్ని వివరాలను బయటపెట్టేందుకు పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో భయాందోళనలు వ్యాపించాయి.



## కిశోరి బాలికలకు పలు విషయాలపై అవగాహన కార్యక్రమం

**తూ.గో.జిల్లా,తాళ్లపూడి మండలం,మే9, ప్రజాజ్యోతిన్యూస్**



తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం అంగన్వాడి సెంటర్లో కిశోరి బాలికలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారుఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ భానుమతి మాట్లాడుతూ 11 సంవత్సరముల నుండి 18 సంవత్సరాల వయసు గల బాలికలను కిశోరి బాలికలు గా పరిగణిస్తారని కిశోరి వికాసమే సమాజ వికాసం అని అన్నారు. ప్రస్తుతం సమాజంలో యువతులపై అత్యాచారాలు ఎక్కువ అవ్వడంతో కిశోరీ బాలికలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్చు పట్ల అప్రమత్తంగా ఉంటూ, సమాజంలో జరుగుతున్న సంఘటన పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో టీచర్ల ద్వారా కిశోరి బాలికలకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. యోగ, కరాటే, లాంటి ఆరోగ్యం మరియు ఆత్మ సంరక్షణకు సంబందించిన వాటిని అవలంబించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎ. చిన్ననాగ, కే. పద్మావతి, ఎన్. నాగమణి కే. బొజ్జమ్మ, ఎన్. అరుణ్ కుమారి, పి. వరలక్ష్మి, మరియు కిశోరి బాలికలు పాల్గొన్నారు

## కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న దొన్ను దొర.

**మే 9.ప్రజా జ్యోతి.రిపోర్టర్ శంకర్.** అల్లూరి జిల్లా అరకు నియోజకవర్గం అరకు మండల కేంద్రంలో శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీ అరుకు ఇంచార్జ్ దోన్నదొర ఆధ్వర్యంలో నియోజకవర్గం స్థాయి నాయకులు.కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంజరిగింది. ఈ సమావేశంలో దొర మాట్లాడుతూ



తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పార్టీ కార్యకర్తలు.నాయకులు సైనికుల పనిచేయాలని కష్టపడి పని చేసిన వారికి తెలుగుదేశం పార్టీలో మంచి స్థానం ఉంటుందని పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పని చేసే వారిని ఆదరిస్తారని దొర అన్నారు ఈనెల 18. లోపు మండల కమిటీలు ఏర్పాటు చేసి ప్రకటన చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. కమిటీలు ఏర్పడ్డాక పార్టీ అధ్యక్షులు ప్రజాభివృద్ధికి పాటుపడాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి నాయకులు శెట్టి బాబురావు. దాసు బాబు.సుబ్బారావు చిట్టిబాబు భీమరాజు. భీమన్న రవీంద్ర.తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర షాప్ క్రీడా అథారిటీ చైర్మన్‌ను కలిసిన తెలుగుదేశం పార్టీ మండల నాయకులు



**మే. 9.న్యూస్. ప్రజా జ్యోతి. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వేలి నియోజకవర్గం మండల కేంద్రంలో శుక్రవారం నాడు రాష్ట్ర సాఫ్ క్రీడా అధారి టీ చైర్మన్ అని విని రవి నాయుడు. పర్యటించి అరకు వ్యాలీ మండల కేంద్రంలో క్రీడా మైదాన కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రారంభానికి విచ్చేసిన చైర్మన్ ను అరకు నియోజకవర్గం ఇన్చార్జ్ సేవేరి దున్ను దొర ఆధ్వర్యంలో అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు సేవేరి సుబ్బారావు . రవీంద్ర. చిట్టిబాబు. అప్పన్న అప్పలస్వామి. సింహాద్రి. శివ. బిమలమ్మ. భీమన్న తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్



**గుంతకల్లు మే 9 (ప్రజాజ్యోతి):** శుక్రవారం అనంతపురం జిల్లా ఊరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయపురం గ్రామం వద్ద హంద్రీనీవా కాలువలు పరిశీలనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ని ఛాయపురం హెలిపాడ్ వద్ద మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికిన గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్.

## పోరుమామిళ్ల కోలాటం మాస్టర్ యల్లయ్యకు తిరుపతిలో సన్మానం

**బద్వేల్ మే 9 (ప్రజా జ్యోతి న్యూస్) :** తిరుపతి యస్ వి యూనివర్సిటీ సెనేట్ హాల్ నందు డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజాకళావేదిక మనపల్లె జానపదం జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజాకళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు అరవ జయపాల్ గారి చేతుల మీదుగా పోరుమామిళ్ల కోలాటం మాస్టర్ చిత్తారి యల్లయ్య గారికి మెమెంటోను అందజేసి ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా ప్రజాకళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు అరవ జయపాల్ గారికి చిత్తారి యల్లయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.



## సెల్యూట్ టు మురళీ నాయక్

నాయక్ ధైర్య సాహసాలు దేశానికి గర్వ కారణం

ఆయన త్యాగాన్ని దేశం మర్చిపోదు

మురళీ నాయక్ దేశ భక్తి ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** ఇండియా పాకిస్తాన్ యుద్ధం లో వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్ కు శ్రీకాకుళం జిల్లా వైకాపా అధికార ప్రతినిధి కోట గోవింద రావు సెల్యూట్ కొట్టారు. జమ్మూ కాశ్మీర్ పాక్ కాల్పుల్లో రాష్ట్రంలోని సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక్ మృతి పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన మురళీ నాయక్ దేశభక్తి ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని గోవింద రావు తెలిపారు. దేశం ఒక వీర సైనికుడిని కొల్పోయిందన్నారు. నాయక్ మృతిని యావత్ భారతదేశం గుర్తించుకుం టుందని ,ఆయన చేసిన ధైర్య సాహసాలు దేశానికి ,రాష్ట్రానికి గర్వకారణమన్నారు. 25 ఏళ్ల వయసులోనే దేశం కోసం జమ్మూ కాశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి అమరుడైన నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.



## జవాన్ మురళీ నాయక్ త్యాగం మరువలేనిది

### ఆయన మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన దుంపల రామారావు

**శ్రీకాకుళం , ప్రజా జ్యోతి న్యూస్ :** దేశ భద్రత లో తన ప్రాణాలను పణంగా పెట్టి వీరమరణం పొందిన మురళీ నాయక్ త్యాగం మరువలేనిది అని వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు అన్నారు. ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో రాష్ట్రంలోని సత్యసాయి జిల్లా గోరింట మండలానికి చెందిన మురళీ నాయక్ మృతి పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్రదాడి లో మురళీ నాయక్ అసాధారణమైన ధైర్య సాహసాలు ప్రదర్శించారని తెలిపారు. దాడి సమయంలో శత్రువులతో ఎదురైనా ప్రతికూల పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కున్నారన్నారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన నాయక్ త్యాగాన్ని దేశం గుర్తు పెట్టుకుంటుందన్నారు.దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన అతని మృతి తనని తీవ్రంగా కలిచి వేసిందన్నారు.శత్రులతో పోరాడి వీర మరణం పొందిన నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## సింహాద్రిపురం గ్రామంలో మురళిరాజు పర్యటన



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ జగ్గంపేట నియోజకవర్గం** కందా వారి వివాహ వేదికలో పాల్గొన్న మురళిరాజు కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామంలో కందా నాగేశ్వరరావు గారి కుమారుడు వివాహ వేడుకకు హాజరైన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు %ఙ% నరసాపురం పార్లమెంటు పరిశీలకులు%ఙ% ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు , బొల్లు నాగేశ్వరరావు , పోకనాటి వెంకటేశ్వరరావు , తుపాటి బాబ్జి , నల్లా వెంకటేష్ మరియు వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన రామిరెడ్డి వారి వివాహ వేదికలో పాల్గొన్న మురళిరాజు



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో రామిరెడ్డి రాజభుజంగరావు కుమారుడు అర్జున్ వివాహ వేడుకకు హాజరైన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు %ఙ% నరసాపురం పార్లమెంటు పరిశీలకులు%ఙ% ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు , పోకనాటి వెంకటేశ్వరరావు , జువ్వల దొరబాబు తుపాటి బాబ్జి మరియు వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జవాన్ మురళీ నాయక్ త్యాగం మరువలేనిది

**– ఆయన మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన దుంపల రామారావు**

**శ్రీకాకుళం , ప్రజా జ్యోతి న్యూస్ :** దేశ భద్రత లో తన ప్రాణాలను పణంగా పెట్టి వీరమరణం పొందిన మురళీ నాయక్ త్యాగం మరువలేనిది అని వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు అన్నారు. ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో రాష్ట్రంలోని సత్యసాయి జిల్లా గోరింట మండలానికి చెందిన మురళీ నాయక్ మృతి పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్రదాడి లో మురళీ నాయక్ అసాధారణమైన ధైర్య సాహసాలు ప్రదర్శించారని తెలిపారు. దాడి సమయంలో శత్రువులతో ఎదురైనా ప్రతికూల పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కున్నారన్నారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన నాయక్ త్యాగాన్ని దేశం గుర్తు పెట్టుకుంటుందన్నారు.దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన అతని మృతి తనని తీవ్రంగా కలిచి వేసిందన్నారు.శత్రులతో పోరాడి వీర మరణం పొందిన నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.


## మారెళ్ళలో కౌలు రైతు కార్డు మీద అవగాహన సదస్సు

**వీఆర్వో రహిమాన్ బాషా..**



**ప్రజా జ్యోతి తుగ్గలి :** అర్హులైన ప్రతి కౌలు రైతులకు కౌలు రైతు కార్డు నమోదు చేసుకోవాలని మారెళ్ళ వీఆర్వో రహమాన్ బాషా రైతులకు సూచించారు. మారెళ్ళ గ్రామ సచివాలయంలో కౌలు రైతు కార్డు మీద అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల కొరకు రైతు ఆధార్ కార్డు మరియు వన్ బి అడంగల్,జిరాక్స్ పత్రాలు సంబంధిత రైతు సేవా కేంద్రం నందు పేర్లు నమోదు చేసుకోవాలని వారు పేర్కొన్నారు.అలాగే అర్హులైన ప్రతి కౌలు రైతు కార్డు కోసం నమోదు చేసుకోవాలన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఎంపీఈవో సోమేశ్వరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ప్రత్తిపాడు నియోజకవర్గం** ప్రత్తిపాడు మండలం, ఒమ్మంగి గ్రామంలో జరుగుతున్న ధర్మవరం గ్రామానికి చెందిన బొల్లు మనోజ్ కుమార్ వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా .

# ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తా

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బి. శ్రీనివాసలు**

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 9** పోలవరం మండలం బొరగం శ్రీనివాసులు నివాసం వద్ద జరిగిన సమావేశం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొరగం శ్రీనివాసులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ ఆదేశాల మేరకు గ్రీవెన్స్ ఏర్పాటు చేసి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పలువురు ప్రజలు హాజరై రోడ్లు, మంచినీరు, కాలనీల్లో మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజాపాలన దిశగా కొనసాగుతుందని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని, అదేవిధంగా ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకు వెళ్తానని నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పనిచేస్తున్నామని అందరూ బాగుండేలా పాలన కొనసాగుతుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి నునకాని రాంబాబు, పంచాయతీ ఉపసర్పంచ్ మంగిన వెంకటరమణ, ఆకుల. రాజా, పసుమర్తి భీమేశ్వరరావు,పోలవరం టౌన్ అధ్యక్షులు పోతుల శ్రీను, దుషణపూడి పోసిబాబు, సత్యనారాయణ, నారాయణరావు, యడ్ల వినోద్, మానికిలా శ్రీను, తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ అవకాశాలు పుచ్చుకుంటూ ఉన్నత స్థాయికి చేరాలి..

**విద్యార్థులకు కలెక్టర్ హితవు..**

**10 వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్..**

**బాపట్ల, మే 9 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పేర్కొన్నారు. బిసి సంక్షేమశాఖ ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తూ పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. విద్యార్థులకు అవార్డులు, జ్ఞాపికలను స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం అందజేశారు. అనంతరం విద్యార్థులకు శాలువాలు కప్పి ఆయన సత్కరించారు. ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు విశేషంగా ప్రతిభ కనబరిచారని కలెక్టర్ అభినందించారు. తొమ్మిది వసతి గృహాలు, పాఠశాలల్లోని 19 మంది విద్యార్థినీ, విద్యార్థులు 500 నుండి 589 మార్కుల వరకు సాధించడం సంతోషదాయకమన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బాటలు వేస్తోందన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని అధిగమించేలా పట్టుదలతో కష్టపడి చదవాలన్నారు. మీ భవిష్యత్తుకు మీరే బాటలు వేసుకోవాలంటూ వారిలో స్ఫూర్తినింపారు. కార్యక్రమంలో భాగంగా రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులను కలెక్టర్ ప్రశంసించారు. విద్యార్థులను మంచిగా తీర్చిదిద్దారని, ఇదే తరహాలో ప్రతి ఏటా ర్యాంకులు సాధించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని శివలీల, సహాయ బీసీ సంక్షేమ అధికారులు రాజేష్ దాసు, అరుణమ్మ, శారద రాణి, హెచ్ డబ్ల్యు ఓలు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానాచార్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# నిరుపేదల అభివృద్ధికి మార్గదర్శకుల ఎంపిక..

**జిల్లా కలెక్టర్ వెంకట మురళి..**

**పి 4, సూర్య ఘర్ పథకాల అమలు తీరుపై అధికారులుతో కలెక్టర్ వీక్షణ సమావేశం.,**

**బాపట్ల, మే 9 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బంగారు కుటుంబాలను పేదరికం నుండి బయటకు తెచ్చేలా మార్గదర్శకులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. పి4 అమలు మరియు ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకము అమలు తీరుపై శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశం మందిరంలో ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. నిరుపేదలను అభివృద్ధిలోకి తీసుకురావడానికి మార్గదర్శకుల ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్థిక, సామాజిక రంగాల్లో పేద కుటుంబాలు అభివృద్ధి చెందుటయే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని అన్నారు. పి4 లో మార్గదర్శకులను రిజిస్ట్రేషన్ చేసే విధానం ముఖ్య ప్రణాళిక అధికారి పి పి టి ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కో మండలంలో సుమారు 500 బంగారు కుటుంబాలు ఉండగా, ఆ కుటుంబాల్లో యువతకు నైపుణ్య అభివృద్ధిపై అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాలను ఇప్పటికే ఎంపిక చేసుకున్న మార్గదర్శకులకు ఆ కుటుంబాలకు ఎలా సహకరించాలో అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాలను జిల్లా అధికారులు, గెజిటెడ్ అధికారులు దత్తత తీసుకోవాలని ఆయన అన్నారు. అధికారులు ఈ బంగారు కుటుంబాలకు గవర్నమెంట్ కల్పించే సదుపాయాల గురించి వివరించి ఆ సదుపాయాలు వారు అందుకునే విధంగా సహకరించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు,మండల అధికారులు వారి పరిధిలోని మార్గదర్శకులను ఎన్నుకోవాలన్నారు. ఆ గ్రామాల్లో పుట్టి పెరిగి అభివృద్ధి చెందిన వ్యక్తులను తెలుసుకొని, ఫోన్ నెంబర్లు, వివరములతో నిరంతరం ఫోన్లో అందుబాటులో ఉంటూ పి4 విధానం గురించి వారికి అవగాహన కల్పించి వారిని మార్గదర్శినిగా చేర్చడానికి ఎంపీడీవోలు చొరవ తీసుకోవాలన్నారు. వారు మార్గదర్శకులు అయ్యేందుకు సుముఖత తెలిపిన వారిని పి4లో రిజిస్ట్రేషన్ చేసేందుకు పంచాయతీ సెక్రటరీలు సహకరించాలని ఆయన అన్నారు. మార్గదర్శకులు ఎంచుకున్న కుటుంబాలను గ్రూపులుగా ఏర్పాటు చేసి వారి వివరములు వాట్సాప్ ద్వారా వారికి తెలియజేయాలన్నారు. బంగారు కుటుంబాల స్థితిగతుల గురించి మార్గదర్శకులకు తెలియజేసి వారి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఎంపీడీవోలను ఆదేశించారు.ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. దిగువ మరియు మధ్య తరగతి నివాస వినియోగదారుల ప్రయోజనం కోసం ఈ పథకమును 13 ఫిబ్రవరి 2024 న భారత ప్రధాని ప్రవేశ పెట్టారని ఆయన తెలిపారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 75 వేల 021 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడమైనదని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకము కింద సోలార్ సిస్టం ఏర్పాటు పై ఏపీ సీపీడీసీఎల్ ఎస్ ఇ పి పి టి ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు జిల్లాలో ఈ పథకం కింద 70 వేల మందిని రిజిస్ట్రేషన్ చేసినట్లు చెప్పారు. వీరిలో 57 వేల కుటుంబాలు ఎస్సీ, ఎస్టీ కి చెందిన వాని, మిగిలిన 13 వేల కుటుంబాలు ఇతరులని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 1126 గృహాలకు సోలార్ సిస్టంలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వీరిలో ఇప్పటి వరకు 821 మందికి సబ్సిడీ కూడా వారి ఖాతాకి జమ చేసినట్లు తెలిపారు. ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు ఉచితంగానే ఈ సోలార్ సిస్టం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం వలన గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందని తెలిపారు. ఈ పథకానికి తక్కువ వడ్డీకే బ్యాంకు రుణాలు అందిస్తున్నాయని అన్నారు. సోలార్ సిస్టం ద్వారా తయారైన విద్యుత్ ఇంటి అవసరాలకు పోను మిగిలిన విద్యుత్తును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దీనికోసం ప్రభుత్వం నగదు చెల్లింపు జేస్తుందని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక్కొక్క నియోజకవర్గానికి 10 వేలు చొప్పున సోలార్ సిస్టం ఏర్పాట్లకు లక్ష్యాలను నిర్దేశించారని ఆయన తెలిపారు. డిసెంబర్ 25 నాటికి ఒక్కో మండలానికి 1500 సోలార్ సిస్టం ఏర్పాట్లకు లక్ష్యాలను నిర్దేశించడమైనదని తెలిపారు. జూన్ 4వ తేదీ నాటికి ఒక్కొక్క మండలంలో 100, ఒక్కో మున్సిపాలిటీలో 500 చొప్పున సోలార్ సిస్టం ఏర్పాట్లకు లక్ష్యాలను నిర్దేశించడమైనదని, ఈ లక్ష్యాలను అధికమించేందుకు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు చొరవ తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి నియోజకవర్గంలో ఒక గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ గా తీర్చిదిద్దడానికి ఆ గ్రామాల ఎంపికలో ప్రజాప్రతినిధుల సహకారం పొందాలని ఆయన ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఇ ను ఆదేశించారు. ఆ గ్రామంలో అన్ని కుటుంబాలకు సోలార్ సిస్టంను ఏర్పాటు చేసినట్లయితే ఈ పథకం కింద కోటి రూపాయలు ఆ గ్రామం కు అందజేయబడతాయని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి సోలార్ సిస్టం ఏర్పాటు చేయుటకు ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు లక్ష్యంగా పెట్టుకొని గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసుకొని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. సోలార్ సిస్టం వలన కలిగే ప్రయోజనాలను వివరించాలని ఆయన తెలిపారు. విద్యుత్ లేకుండా ఏ దేశం అభివృద్ధి చెందదని, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి ఈనాడు అనేక విధానాలు అవలంబిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పుడు సూర్య ఘర్ ద్వారా సౌర విద్యుత్తును అమలులోనికి తీసుకురావడం జరిగిందని, దీని ద్వారా విద్యుత్ వినియోగించుకోవడమే కాకుండా ప్రభుత్వానికి అమ్మే అవకాశం కూడా ఉందని ఆయన తెలిపారు. గ్రామాలలో స్వయం సహాయక బృంద సభ్యులకు సోలార్ సిస్టం పై అవగాహన కల్పించి వారిని రిజిస్ట్రేషన్ చేయించి లక్ష్యాలను త్వరగా చేరుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ బృందాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఎల్డిఎంను ఆయన ఆదేశించారు. 2027 సంవత్సరం నాటికి జిల్లాలో అన్ని కుటుంబాలకు సూర్య ఘర్ పథకం అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె శ్రీనివాసరావు, డ్వామా పిడి విజయలక్ష్మి, , ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఇ ఆంజనేయులు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల, చీరాల, రేపల్లె, డి ఎల్ డి ఓలు విజయలక్ష్మి, పద్మావతి,పద్మ, మున్సిపల్ కమిషనర్లు, అన్నీ మండల ఎంపీడీవోలు, ఎలక్ట్రిసిటీ అధికారులు పాల్గొన్నారు.



# మిస్ వరల్డ్ పోటీలు అంతా సిద్ధం




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ప్రపంచ సుందరి పోటీలకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. మే 09 శనివారం సాయంత్రం గచ్చిబౌలి స్టేడియం లో వైభవంగా ఈ పోటీలు ప్రారంభం కానున్నాయి. మిస్ వరల్డ్ సంస్థతో కలిసి తెలంగాణ ప్రభుత్వం ఈ పోటీలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసింది. విదేశీ ప్రసార మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం కల్పించడంతో రాష్ట్ర ఖ్యాతిని మరింత పెంచే ప్రయత్నం చేస్తోంది. ప్రపంచ దేశాల సుందరీమణులతో పాటు అంతర్జాతీయ మీడియా ఫోకస్ కూడా ఇక్కడ ఉండడంతో భాగ్యనగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దారు అధికారులు.మిస్ వరల్డ్ పోటీల నిర్వహణద్వారా రాష్ట్ర ప్రతిష్టను పెంచడంతో పాటు పెట్టుబడుల ఆకర్షణకు అందాల పోటీలు వినియోగించుకోవాలని భావిస్తోంది తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం. అందుకే వీటిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందడంతో పెట్టుబ డుల సాధన, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని భావిస్తోంది.మే 10 నుంచి 31 వరకు ఈవెంట్ కొనసాగు తుంది. వివిధ దేశాల నుంచి వచ్చే అతిథులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని.. ఇప్పటికే 80శాతానికి పైగా అతిథులు, పోటీదారులు హైదరాబాద్ చేరుకున్నారని సైబరాబాద్ జాయింట్ అవి గజారావ్ భూపాల్ వెల్లడించారు. వారికి కేటాయించిన హోటల్స్ దగ్గర కూడా భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అతిథులు ఉండే పరిసరాలను రెడ్ జోన్, గ్రీన్ జోన్‌గా పెట్టామన్నారు. అనుమతి లేకుండా ఎవరికి లోపలకు అనుమతి ఉండదని, తెలంగాణలో చాలా ప్రదేశాలను ప్రత్యేక అతిథులు సందర్శిస్తారని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల కోసం ఎలాంటి ట్రాఫిక్ డైవర్షన్లు ఉండవని స్పష్టం చేశారు. అటు , గవర్నర్, మంత్రులు, ఎంపీ, ఎంఎల్ఏలకు ప్రోటోకాల్ ఉంటుందని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి కూడా ప్రత్యేక ఫోర్స్ తెప్పించామని తెలిపారు. మే 31న జరగనున్న మిస్ వరల్డ్ ఫైనల్స్ కి సంబంధించి కూడా భద్రతా పరమైన చర్యలు చేపట్టామని అవి గజారావ్ భూపాల్ పేర్కొన్నారు.ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఇప్పటికే 100 మందికి పైగా సుందరీమణులు హైదరాబాద్ చేరుకున్నారు. మిస్ వరల్డ్ లిమిటెడ్‌కు చెందిన ప్రతినిధులు, సహాయకులు ఇప్పటికే వచ్చేశారు. రానున్న రెండు రోజుల్లో వివిధ దేశాల నుంచి మరింతమంది ప్రతినిధులు నగరానికి రానున్నారు. పోటీలకోసం సిద్ధమైన గచ్చిబౌలి స్టేడియంలో గురువారం రిహార్సల్స్ ఉత్సాహంగా సాగాయ్. నగరంలో వివిధ ప్రాంతాల్లో జరిగే ఈ వేడుకలను వీక్షించే అవకాశం సామాన్యులకు కల్పిస్తోంది ప్రభుత్వం. ఈ మేరకు టూరిజం వెబ్‌సైట్ లో రిజిస్టర్ చేసుకోవచ్చని సూచించింది. పోటీల జరిగే ఒక్కో కేంద్రంలో వెయ్యి మంది సామాన్యులు వీక్షించేందుకు అవకాశం కల్పిస్తున్నారు మరోవైపు వివిధ దేశాలకు చెందిన మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ మే16న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం పిల్లల మర్రిని సందర్శించనున్నారు. ఈమేరకు జిల్లా పిల్లల మర్రిలో అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. 750 సంవత్సరాల చరిత్రఉన్న పిల్లల మర్రి చెట్టు, పురావస్తు మ్యూజియం, రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని అందగత్తెలు సందర్శించనున్నారు.

# అంబటి రాయుడుకు వార్నింగ్



హైదరాబాద్ : భారత్, పాకిస్తాన్ మధ్య భీకర దాడులు జరుగుతున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి కౌంటర్‌గా భారత్ ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకోగా.. ఆపరేషన్ సిందూర్‌కు కౌంటర్‌గా భారత్ పై పాక్ దాడులకు పాల్పడింది. పాక్ దాడులను భారత త్రివిధ దళాలు ఎక్కడికక్కడ తిప్పికొట్టాయి. ప్రాణాలు ఫణంగా భారత జవాన్లు వీరోచితంగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో భారత జవాన్ల ధీరత్వాన్ని యావత్ దేశమే కొనియాడుతోంది. జవాన్ల ధైర్యసాహసాలను పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు ప్రశంసిస్తున్నారు. ఈ క్రమంలో టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు చేసిన ట్వీట్ తీవ్ర వివాదస్పదంగా మారింది. పాక్ దాడులకు భారత్ అంతే ధీటుగా సమాధానం ఇస్తోన్న వేళ.. 'కన్నుకు కన్ను సమాధానం కాదు' అంటూ రాయుడు చేసిన ట్వీట్ దుమారం రేపుతోంది. 'కన్నుకు కన్ను తీసుకుంటే ప్రపంచమంతా గుడ్డిదవుతుంది' అని రాయుడి చేసిన ట్వీట్‌పై నెటిజన్లు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతు న్నారు. ఇదిలా ఉండగానే.. "న్యాయం జరగాలి కానీ మానవత్వాన్ని మరచిపోకూడదు. దేశాన్ని ప్రేమిస్తున్నప్పటికీ గుండెల్లో దయ ఉండాలి" అని మరో ట్వీట్ చేసి అగ్నికి ఆజ్యం పోశారు. రాయుడు ట్వీట్లు చూసి ఆగ్రహంతో రగిలిపోతున్న నెటిజన్లు.. అమాయకుల ప్రాణాలను పొట్టనపెట్టుకుంటున్న ఉగ్రవాదులపై జాలి, దయ ఏంటంటూ మండిపడుతున్నారు. నరరూప రాక్షసులు ఉగ్రవాదులపై జాలి, దయ చూపిస్తూ.. సైనికుల త్యాగాలను కించపర్చేలా మాట్లాడుతోన్న అంబటి రాయుడిపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. 'ఒరేయ్ అంబటి రాయుడు.. నువ్వు పాకిస్తాన్ వెళ్లిపో' అని కొందరు.. 'వీడిని జనసేన నుంచి తరిమేయండి పవన్ కల్యాణ్ గారు' అని ఇంకొందరు కామెంట్లతో విరుచుకుపడుతున్నారు. ఎప్పుడో ఏదో ఒక ఇష్యూతో వార్తల్లో ఉండటం రాయుడికి అలవాటేనని కొందరు ఎద్దేవా చేస్తున్నారు. కాగా, క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత అంబటి రాయుడు పొలిటిక్స్ లోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ స్థాపించిన జనసేన పార్టీలో ప్రస్తుతం రాయుడు కొనసాగుతున్నారు. పాకిస్తాన్ దుష్ట పన్నాగాలపై భారతదేశం ఘాటుగా స్పందిస్తున్న వేళ రాయుడు, "కన్నుకు కన్ను అంటే ప్రపంచమంతా అంధకార మవుతుంది." అని ట్వీట్ చేశారు. ఆయన పోస్టుపై నెటిజన్లు ఫైర్ అయ్యారు. ఒక నెటిజన్ వెంటనే ట్వీట్‌ను తొలగించ మని కోరారు. మరోకరు, మనం అలా అనుకుంటున్నంత వరకు మన రెండు కళ్ళు పోతాయని అన్నారు.వివాదం పెరుగుతున్న విషయాన్ని గమనించిన రాయుడు మరో పోస్ట్ చేసి నష్ట నివారణకు ప్రయత్నించారు. ఆయన రాశారు-"జమ్మూ కాశ్మీర్, పంజాబ్, భారత సరిహద్దులోని ఇతర ప్రాంతాలలో అందరి భద్రత, శాంతి కోసం ప్రార్థన చేస్తున్నాను. దీనితో ప్రభావితమైన ప్రతి ఒక్కరికి బలాన్ని, భద్రతను , త్వరితగతిన కోలుకునే శక్తి ఇవ్వాలని ఆశిస్తున్నాను. జై హింద్." అని పోస్ట్ చేశారు. ఏప్రిల్ 22న పహల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు 26 నిర్దోషులను చంపారు. దీనికి ప్రతిగానే భారతదేశం, పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద కేంద్రాలపై దాడి చేసింది. మొత్తం 9 ఎయిర్ స్ట్రైక్‌లు చేసింది. ఈ ఎయిర్ స్ట్రైక్‌లో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద కేంద్రాలను నాశనం అయ్యాయి. అప్పటి నుంచి పాకిస్తాన్ ఆగ్రహంతో ఊగిపోతోంది. ఏదోలా భారత్‌ను దెబ్బతీయాలని విఫలయత్నం చేస్తోంది. పాకిస్తాన్ చేస్తున్న అన్ని దుస్సాహసాలను భారత్ విజయవంతంగా తిప్పికొడుతోంది.

# జిల్లాలో సజావుగా జరుగుతున్న ధాన్యం కొనుగోలు

**నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనుగోలు**

**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

జగిత్యాల : జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు.శుక్రవారం జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస బాల పెల్లి పి.ఎ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న తార్పలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జగిత్యాల రూరల్ మండలంలో బాల పల్లి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని, ప్రతిరోజు మిల్లులకు పంపుతున్నామని,రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హమా లీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జగిత్యాల రూరల్ మండల తహసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అబలకు అత్యవసరంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్

కోరుట్ల, : ఓ అబలకు అత్యవసరంగా రక్తదానం చేసి ప్రాణభిక్ష పెట్టి జగిత్యాల జిల్లా మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ మానవత్వాన్ని చాటుకున్నారు. రక్తదాత సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ వైద్యులు, ఉద్యోగులు, రోగి బంధువులు, మిత్రులు అభినందించారు. వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణంలోని రేని ఎమర్జెన్సీ ఏ క్రిటికల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామానికి చెందిన రాజుబాయి అనే మహిళకు అత్యవసరంగా ఓ నెగటివ్ రక్తం అవసరం అని వైద్యులు చెప్పడంతో అరుదుగా దొరికే ఓ నెగిటివ్ రక్తాన్ని కుటుంబ సభ్యులు రక్తదాత కోసం వెతుకుతూ ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సుద్ధి శ్రీనివాస్ రక్తదాత అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ను సంప్రదించగా మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ ను సంప్రదించారు. స్పందించిన సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ మెట్ పల్లిలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తదానం చేశారు. కుటుంబ సభ్యులతో ఫంక్షన్ కి వెళ్ళవలసి ఉండగా రక్తం అవసరం సమాచారం ఫోన్ చేయగానే వెంటనే బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి మన్నెగూడెం సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ రక్తదానం చేశారు. సొంతింటి వాళ్ళకే ఆపదలో ఆదుకునేందుకు ఆలోచించే ఈ రోజుల్లో ఒక్కక్షణం ఆలోచించ కుండా అరుదుగా దొరికే ఓ నెగిటివ్ రక్తం అవసరం అని చెప్పగానే వెంటనే స్పందించి కుటుంబ సభ్యులతో బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్తదానం చేసిన మన్నెగూడెం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్ ను బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, విద్యుత్ ఉద్యోగులు, రోగి బంధువులు, స్నేహితులు అభినందించారు.

## శరభవరం గ్రామంలో మురళిరాజు పర్యటన

**అమరాది వారి వివాహ వేదికలో పాల్గొన్న మురళిరాజు**




కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు ప్రత్తిపాడు మండలం శరభవరం గ్రామంలో అమరాది లోవరాజు(రాజా) కుమార్తె వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు %ఆ% నరసాపురం పార్లమెంటు పరిశీలకులు%ఆ% ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అమరాది కాశీ రంగనాథం అబ్బాయిగారు,రాంద్రేవ్ రాంబాబు ,రాంద్రేవ్ వీరబాబు ,ఉలుసు శివ ,కోలా తాతబాబు , బొల్లు నాగేశ్వరరావు పోకనాటి వెంకటేశ్వరరావు తుపాటి బాబ్జి నల్లా వెంకటేష్ మరియు వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ కు నివాళులు

**రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు**



పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 9 దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసనసభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ కు నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ %ఆ% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ ప్రగాఢ సానుభూతిని బొరగం శ్రీనివాసులు తెలియజేసారు.

## ఇంచార్జ్ ఈఓపిఆర్ డి బాధ్యతలు చేపట్టిన... యు రాజారావు

పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 9 ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోలవరం మండలం ఇంచార్జి ఈవో పి ఆర్ డి గా అలాగే పాత పట్టిసీమ పంచాయతీ కార్యదర్శిగా యు రాజారావు బాధ్యతలను చేపట్టారు.ఇంచార్జ్ ఇ ఓ పి ఆర్ డి యు రాజారావు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య పనులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి అంటువ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకై బ్లీచింగ్ పౌడర్, చేయిస్తూ చర్యలు చేపడతానన్నారు.

## డాక్టరేట్ పొందిన పర్యావరణ కార్యదర్శి డాక్టర్ కోలా సునీత..



బాపట్ల, మే 9 (ప్రజా జ్యోతి జిల్లా పేపర్ రిపోర్టర్) బాపట్ల బేతని కాలనీ కి చెందిన ఫస్ట్ వార్డ్ సచివాలయంలో పర్యావరణ కార్యదర్శిగా పనిచేస్తున్న డాక్టర్ కోలా సునీత ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జంతుశాస్త్ర విభాగం నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. "పసిఫిక్ వైట్ ష్రింప్ (పీనస్ వన్నమి) హేచరీస్ లో వాటి లార్వా ఫీడ్స్ మరియు బయోఫ్లాక్ టెక్నాలజీ సమర్థత" మీద దాదాపు పది సంవత్సరాలు ప్రొఫెసర్ పి పద్మావతి పర్యవేక్షణలో సునీత అధ్యయనం చేశారు. వర్సిటీ రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ ఆచార్య పి సుధాకర్ కోలా సునీతకు పీ హెచ్ డి ప్రధానం చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ సందర్భంగా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం, సైన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆచార్య వీరయ్య, డీన్ ఆఫ్ నాచురల్ సైన్సెస్ ఆచార్య వి ఉమామహేశ్వరరావు, డిపార్ట్మెంట్ హెడ్ వి వెంకటరత్నమ్మ, జియాలజీ డిపార్ట్మెంట్ హెడ్ ఆచార్య రత్నాకర్ మరియు వివిధ విభాగాల ఆచార్యులు డాక్టరేట్ పొందిన సునీతను అభినందించారు.

## జిల్లా కలెక్టర్ కి అభినందనలు తెలియజేసిన జిల్లా అధికారులు...



బాపట్ల మే 9 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ విపత్తుల సమయంలో ప్రజలలో ఒకడిగా నేనున్నానంటూ ధైర్యం చెబుతూ ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని గ్రామ ప్రజల వద్దకు చేరువయ్యేలా చూడడమే కాకుండా గ్రామాలకు వెళ్లి వారి రోజువారి జీవితాలు పరిశీలించి వారికి ధైర్యం చెబుతూ ప్రజలు మన్ననలను అందుకున్న బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి కి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అత్యున్నత బంగారు పతకం అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కి జిల్లా అధికారులు ప్రజలు స్వచ్ఛంద సేవా సంస్థలు రెడ్ క్రాస్ సొసైటీ అభినందించారు ఈ సందర్భంగా బాపట్ల ఆర్డీవో గ్లోరియా డీఎస్ఓ విలియం బాపట్ల తాసిల్దార్ సలీమా పూల బొకేలతో, మొక్కలు, అందించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కాకరకాయ అని పారిపోతున్నారా..?




కాకరకాయ చూడగానే చాలా మంది ముఖం తిప్పేసుకుంటారు.. కానీ, కాకరకాయ ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే చిన్న ముక్కకూడా వదిలిపెట్టకుండా తినేస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వివిధ పోషకాలతో సమృద్ధిగా ఉండే కాకరకాయ ఒక ఔషధం కంటే తక్కువేమి కాదని అంటున్నారు. కాకరకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మలబద్ధకం, ఆమ్లత్వం, ఇతర కడుపు సమస్యలను తగ్గిస్తుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తుంది. ఇది ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. ఇందులో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. హానికరమైన వ్యాధులతో పోరాడి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. కాకరకాయలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది. కాకరకాయ జ్యూస్ చర్మాన్ని శుభ్రంగా, ప్రకాశవంతంగా చేస్తుంది. దీనిలోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు మొటిమలు, మచ్చలు ఇతర చర్మ వ్యాధులను తగ్గిస్తాయి. అంతేకాదు. కాకరకాయను క్రమం తప్పకుండా తీసుకోవటం వల్ల జుట్టుకు పోషణనిస్తుంది. చుండ్రును తగ్గిస్తుంది. జుట్టును బలంగా, మెరిసేలా చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్‌లను తగ్గించడంలో కూడా కాకరకాయ సహాయపడుతుంది. కాకరకాయ తినడం వల్ల ఒత్తిడిని తగ్గిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కాకరకాయ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచి ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. కాకరకాయ అధిక రక్తపోటును తగ్గిస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రించే గుణం ఉంటుంది. డయాబెటీస్‌తో బాధపడేవారికి ఇన్సులిన్ నిరోధకతను కలిగి ఉంటుంది. కాకరకాయ తినడం వల్ల శరీరంలోని విష వ్యర్థాలను తొలగిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సరైన జీర్ణక్రియను కూడా నిర్వహిస్తుంది. కాకరకాయ రసం కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కాలేయ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బరువు తగ్గడానికి కాకరకాయ మంచిది. బరువు తగ్గాలని ప్రయత్నించేవారు క్రమం తప్పకుండా ఈ కాకరకాయ కూరగా, లేదంటే జ్యూస్‌గా కూడా తీసుకొచ్చునని చెబుతున్నారు. కాకరకాయ జీవక్రియను పెంచుతుంది. ఫ్యాట్ బర్నింగ్ కెపాసిటీ కలిగి ఉండదు. కాకరకాయ కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# బండి మీద బజ్జీలు మీ ఫేవరెట్టా



రోడ్డు పక్కన బజ్జీలు, పునుగులు తినడం చాలా మందికి అలవాటు అయినప్పటికీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు రుచికరమైనవి అయినా, వాటి తయారీలో పరిశుభ్రత, నాణ్యత లోపిస్తే ఆరోగ్య సమస్యలు తప్పవు. స్వల్పకాలిక సమస్యలైన ఫుడ్ పాయిజనింగ్ నుండి దీర్ఘకాలిక సమస్యలైన గుండె జబ్బుల వరకు ప్రమాదాలు ఉన్నాయి. వీటిని రెగ్యులర్ గా తినేవారిలో ఈ 3 రకాల వ్యాధుల ప్రమాదం తప్పదు. రోడ్డు పక్కన స్టాళ్లలో విక్రయించే బజ్జీలు, పునుగులు రుచికరమైనవి, సరసమైనవి అయినప్పటికీ, వీటిని తరచూ తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఈ ఆహారాలు తయారీలో ఉపయోగించే పదార్థాలు, వంట పద్ధతులు, పరిశుభ్రత స్థాయిలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఈ ఆర్టికల్‌లో రోడ్డు పక్కన వేసే బజ్జీలు, పునుగులు తినడం వల్ల కలిగే సంభావ్య సమస్యలను వివరిస్తాము. రోడ్డు పక్కన స్టాళ్లలో తరచూ పరిశుభ్రత ప్రమాణాలు తక్కువగా ఉంటాయి. ఉపయోగించే నీరు, వంట సామగ్రి, చేతులు శుభ్రంగా లేకపోతే, బ్యాక్టీరియా, వైరస్‌లు ఆహారంలో కలుస్తాయి. ఇవి ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, డయేరియా, కడుపు నొప్పి వంటి సమస్యలకు దారితీస్తాయి. కొన్ని సందర్భాల్లో, హెపటైటిస్-ఏ, సాల్మొనెల్లా వంటి తీవ్రమైన ఇన్ఫెక్షన్లు కూడా సంభవించవచ్చు. బజ్జీలు, పునుగులు వేయడానికి ఉపయోగించే నూనె తరచూ పదేపదే వేడి చేయబడుతుంది. ఇలా చేయడం వల్ల నూనెలో ట్రాన్స్ ఫ్యాట్స్, ఫ్రీ రాడికల్స్ ఏర్పడతాయి, ఇవి గుండె జబ్బులు, కొలెస్ట్రాల్ స్థాయిల పెరుగుదలకు కారణమవుతాయి. అలాగే, నాణ్యత లేని లేదా కల్తీ నూనె ఉపయోగించడం వల్ల జీర్ణ సమస్యలు, కాలేయ ఒత్తిడి వంటివి ఎదురవుతాయి. బజ్జీలు, పునుగులు పాత నూనెలో వేయబడతాయి, ఇవి అధిక కేలరీలను కలిగి ఉంటాయి. తరచూ ఈ ఆహారాలను తినడం వల్ల ముఖ్యంగా మూడు రకాల ప్రమాదాలు పొంచి ఉన్నాయి. అవే బరువు పెరగడం, ఊబకాయం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ ఆహారాలలో ఉండే అధిక కొవ్వు, ఉప్పు రక్తపోటు, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ ఆహారాలు తరచూ బరువైనవి, జీర్ణం కావడానికి సమయం పడతాయి. అధిక నూనె, మసాలాల వాడకం వల్ల అజీర్ణం, గ్యాస్, గుండెల్లో మంట వంటి సమస్యలు రావచ్చు. కొన్ని స్టాళ్లలో వాడే మైదా, కల్తీ పదార్థాలు జీర్ణ వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతాయి. రోడ్డు పక్క స్టాళ్లలో ఉపయోగించే పదార్థాలు ఎల్లప్పుడూ తాజాగా లేదా నాణ్యమైనవిగా ఉండకపోవచ్చు. కొన్ని సందర్భాల్లో, కల్తీ రంగులు, సంరక్షణ పదార్థాలు లేదా అస్వచ్ఛమైన పదార్థాలు అలర్జీలకు కారణమవుతాయి. ఇవి చర్మంపై దద్దుర్లు, శ్వాస సమస్యలు లేదా ఆహార సున్నితత్వ లక్షణాలను కలిగించవచ్చు.

# ఈ కూరగాయలు తింటే మలబద్ధకం గ్యారెంటీ?




ఆహారం శరీరానికి శక్తినిస్తుంది, ఆరోగ్యాన్ని కాపాడుతుంది. కానీ ప్రతి ఆహార పదార్థం అందరికీ ఒకేలా పనిచేయదు. కొన్ని పోషకాలతో నిండిన కూరగాయలు కూడా కొంతమందిలో జీర్ణ సమస్యలు కలిగించవచ్చు. ముఖ్యంగా మలబద్ధకం సమస్య కొన్ని కూరగాయల కారణంగా తలెత్తే అవకాశముంది. బెండకాయను చాలా మంది ఫ్రై గా చేసి తినడం ఇష్టపడతారు. ఇందులోని పీచు అధికంగా ఉండటంతోపాటు, జిగట పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కొందరికి సులభంగా జీర్ణం కావు. తరచూ ఎక్కువగా తీసుకుంటే మలబద్ధకానికి దారి తీస్తుంది. బాగా జీర్ణం కాని ఆహారం పేగుల్లో ఎక్కువసేపు ఉండిపోతే మలం సరిగా బయటకు రాదు. బ్రోకలీ, కాలీఫ్లవర్, బ్రస్సెల్స్ మొలకలలో ఫైటోకెమికల్స్, విటమిన్లు మెండుగా ఉన్నప్పటికీ.. కొంతమందిలో ఈ కూరగాయలు తీసుకున్న వెంటనే ఉబ్బసం, గ్యాస్ వంటి సమస్యలు తలెత్తుతాయి. అలాంటి పరిస్థితుల్లో మల విసర్జన సాఫీగా జరగక మలబద్ధకం తలెత్తే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా వీటిని బాగా వండకుండా తింటే ఇబ్బందులు తలెత్తవచ్చు.క్యారెట్‌ను ఆరోగ్యానికి మేలు చేసే కూరగాయగా భావిస్తారు. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. కానీ దీన్ని పచ్చిగా తీసుకున్నప్పుడు లేదా అధిక మోతాదులో తిన్నప్పుడు జీర్ణ ప్రక్రియ మందగిస్తుంది. తిన్నది సరిగా జీర్ణం కాకపోతే మలం గట్టిగా అయి మలబద్ధకం వస్తుంది. సెలెరీలో కరగని పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కొంతమందికి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. శరీరానికి ఇది అంతగా సరిపోకపోతే మల విసర్జనలో ఆటంకం కలిగి మలబద్ధకంగా మారుతుంది. ఈ కూరగాయను తక్కువ మోతాదులో మాత్రమే తీసుకోవడం మంచిది. పైవన్నీ మన ఆరోగ్యానికి మంచి కూరగాయలే అయినా.. కొన్నిసార్లు వీటి వల్ల మలబద్ధకం లాంటి సమస్యలు రావచ్చు. మన శరీరానికి ఏది సరిపోతుందో తెలుసుకొని మనం తినే విధానాన్ని మార్చుకోవడం మంచిది. ఒకవేళ సమస్యలు ఎక్కువైతే డాక్టర్ ను కలవడం ఉత్తమం.

# ఈ సూపర్ ఫుడ్స్ తింటే షుగర్ ఇక మీ జోలికి రాదు..!




రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేయడం మధుమేహ బాధితులకు ఎంతో ముఖ్యం. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు రోజువారీ ఆహారంలో కొన్ని ప్రత్యేకమైన పదార్థాలను చేర్చడం ద్వారా మంచి ఫలితాలు కనిపించొచ్చు. పసుపు.. శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచే సహజ ఔషధంగా పురాతన కాలం నుంచి ఉపయోగంలో ఉంది. ఇందులో ఉండే ముఖ్యమైన కర్క్యూమిన్ పదార్థం శరీర ఇన్సులిన్ వినియోగాన్ని పెంచేలా పని చేస్తుంది. దీన్ని తేనెతో కలిపి తీసుకుంటే గ్లూకోజ్ స్థాయి సమతుల్యంలోకి వచ్చేందుకు సహకరిస్తుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే మెరుగైన ఫలితాలు కనిపిస్తాయి.ఉసిరిలో పుష్కలంగా ఉండే విటమిన్ సి శరీరానికి రోగనిరోధక శక్తిని అందించడమే కాకుండా.. షుగర్ నియంత్రణలోనూ ఉపయోగకరంగా ఉంటుంది. ఉసిరి రసం లేదా తాజా ఉసిరికాయ మధుమేహ నియంత్రణకు మంచి సహాయకారిగా మారుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయి తగ్గించేందుకు సహాయం చేస్తుంది. దాల్చిన చెక్క ఆహారంలో ఉపయోగించడమే కాకుండా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పని చేస్తుంది. దాల్చిన చెక్క తీసుకోవడం వల్ల శరీరానికి ఇన్సులిన్‌ను మెరుగైన రీతిలో ఉపయోగించుకునే సామర్థ్యం కలుగుతుంది. టీ లేదా గోరు వెచ్చని నీటితో దీన్ని తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి. బ్రొకోలీ, క్యాబేజీ వంటి కూరగాయలు విటమిన్ సి, ఫైబర్ వంటి ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. గ్లూకోజ్‌ను శరీరంలో శక్తిగా మార్చే ప్రక్రియను మెరుగుపరచడంలో ఈ పదార్థాలు పాత్ర పోషిస్తాయి. ఇవి తరచూ భోజనంలో చేర్చడం ద్వారా చక్కెర నియంత్రణకు తోడ్పడతాయి. యాపిల్‌లో ఉండే ఫైబర్ వల్ల తీసుకున్న ఆహారం రక్తప్రవాహంలోకి చక్కెరగా త్వరగా మారకుండా సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారు రోజూ ఒక యాపిల్ తింటే శరీరానికి అవసరమైన పోషకాలు లభించడంతో పాటు గ్లూకోజ్ స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. బాదం, వాల్ నట్స్, చియా గింజలు.. ఈ డ్రైఫ్రూట్లు శరీరానికి శక్తిని అందిస్తూ.. ఒక్కసారిగా షుగర్ పెరగకుండా నియంత్రణలో ఉంచేందుకు దోహదపడతాయి. ఇవి ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగి ఉండటం వలన రక్తంలో గ్లూకోజ్ స్థాయిని సమతుల్యం చేస్తాయి. చిన్న పరిమాణంలో రోజు తీసుకోవచ్చు. పొటాషియం, ఫైబర్, విటమిన్ సి అధికంగా ఉండే ఈ పదార్థాలు షుగర్‌ను తగ్గించడంలో సహకరిస్తాయి. నారింజ, ముల్లంగి, క్యారెట్ లాంటి పదార్థాలను ఆహారంలో చేర్చడం వల్ల మధుమేహ లక్షణాలు తగ్గే అవకాశం ఉంది. ఈ పదార్థాలను రోజూ సరైన మోతాదులో తీసుకుంటే మధుమేహాన్ని నియంత్రించగలుగుతారు. వ్యాయామంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి పాటిస్తూ ఈ సూపర్ ఫుడ్స్‌ను ఆహారంలో చేర్చడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# దీంతో ఎంత పెద్ద రోగమైనా పారిపోవాల్సిందే..



రామ ఫలం, సీత ఫలం (కస్టర్డ్ యాపిల్)తో సమానమైన లక్షణాలు కలిగి ఉంటుందని చాలామందికి తెలుసు. శీతాకాలం నుంచి వేసవి కాలంలోకి మారే సమయంలో ఈ పండు మార్కెట్లలో సులభంగా దొరుకుతుంది. రుచిలో సీత ఫలంతో పోలిస్తే ఎట్టి తేడా లేకుండా అదే స్వీట్, క్రీమీ అనుభూతిని అందిస్తుంది. సీజనల్‌గా మాత్రమే అందుబాటులో ఉండే ఈ రామ ఫలం తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని తెలిస్తే దీనిని ఎవరూ వదులుకోరు. ఈ పండులో విటమిన్లు, మినరల్స్, ఇతర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. కాబట్టి, దీనిని తప్పకుండా ఆహారంలో చేర్చుకోవాలి. సహజంగా ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఈ పండు అనేక విధాలుగా శరీరానికి ఉపయోగపడుతుంది. కస్టర్డ్ యాపిల్ లేదా రామ్ సీతాఫలం అని పిలిచే ఈ పండు, దక్షిణ అమెరికా, కరీబియన్ ప్రాంతాల్లో పుట్టిన ఉష్ణమండల పండు. భారతదేశంలో అస్సాం, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్ వంటి ప్రాంతాల్లో ఈ పండు సీజనల్‌గా లభిస్తుంది. ఈ పండు ఆకుపచ్చ, ముళ్లతో కూడిన బయటి తొక్క, తెల్లటి, గుజ్జు కలిగిన గుండు కలిగి ఉంటుంది. రుచిలో తీపి, పులుపు కలగలిపిన ఈ పండు ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉంటుంది. రామ్ సీత ఫలం విటమిన్ సి, విటమిన్ ఎ, పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ వంటి పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడితే, విటమిన్ ఎ చర్మం, కళ్ల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. పొటాషియం, మెగ్నీషియం గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి, రక్తపోటును నియంత్రిస్తాయి. ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది, అజీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. రామ్ సీత ఫలం, ముఖ్యంగా సౌర్‌సాప్ (ముళ్ల సీత ఫలం), క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడే గుణాలను కలిగి ఉందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ పండులోని యాంటీఆక్సిడెంట్లు, ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుంటాయని చెబుతారు. ఆశ్చర్యకరంగా ఇందులోని కొన్ని సమ్మేళనాలు కీమోథెరపీ కంటే ఎక్కువ శక్తితో క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయని కొన్ని పరిశోధనలు పేర్కొంటున్నాయి. ఈ పండులోని అధిక విటమిన్ సి స్థాయిలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది సీజనల్ అనారోగ్యాలు, జలుబు, జ్వరం వంటి సమస్యల నుంచి రక్షణ కల్పిస్తుంది. రామ్ సీత ఫలం యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని హానికర టాక్సిన్స్‌ను తొలగించి, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ లక్షణం ముఖ్యంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఉపయోగకరం. రామ్ సీత ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఈ పండు రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా శరీరంలో ఒత్తిడిని తగ్గిస్తుంది, గుండెకు రక్షణ కల్పిస్తుంది.విటమిన్ ఎ సమృద్ధిగా ఉండే రామ్ సీత ఫలం చర్మం, జుట్టు, కళ్ల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఇది చర్మంపై మొటిమలు, వయసు ముదిరిన ఛాయలను తగ్గించడంలో సహాయపడుతుంది. కళ్లకు సంబంధించిన సమస్యలను నివారించడంలో కూడా ఈ పండు ప్రయోజనకరంగా ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండే ఈ పండు జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గించి, గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. రామ్ సీత ఫలం తినడం వల్ల శరీరంలో పోషకాల శోషణ మెరుగుపడుతుంది.

## బిజినెస్

### మళ్లీ షాకిచ్చిన బంగారం



భారతీయులకు బంగారం అంటే ఎంతో ఆసక్తి ఉంటుందన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పసిడి కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. కానీ ఈ సమయంలోనే సామాన్యులకు షాకిస్తున్నాయి బంగారం ధరలు. కొన్ని రోజులుగా పరుగులు పెడుతూ ఊహించని విధంగా ధరలలో మార్పు చోటు చేసుకుంటుంది. బంగారం ధరలు మళ్లీ షాకిస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం నెమ్మదిగా తగ్గుతూ వచ్చిన పసిడి.. ఇప్పుడు ఊహించని విధంగా పెరిగింది. నిన్న ఒక్క గోల్డ్ రేట్స్ లో మార్పులు జరగ్గా.. ఈరోజు అంటే శుక్రవారం ఉదయం స్వల్పంగా పెరిగాయి. దేశీయ మార్కెట్లో శుక్రవారం ఉదయం 7 గంటల సమయానికి 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ. 99,610కు చేరింది. దీంతో అటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లోనూ పసిడి ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఉదయం హైదరాబాద్?లో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610కు చేరింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.91,460 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది. అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రూ.91,310 చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,760కు చేరింది. ఇక బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610 వద్ద కొనసాగుతుంది. అలాగే చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.91,310కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది.

### కియా నుంచి కారెన్స్ క్లావిస్




దక్షిణ కొరియా ఆటో మొబైల్ దిగ్గజం కియా.. తన పాపులర్ కారు కారెన్స్‌లో ప్రీమియం వెర్షన్ 'కారెన్స్ క్లావిస్'ను గురువారం ఆవిష్కరించింది. భారత్ నుంచే అంతర్జాతీయ మార్కెట్లోకి ఈ కారును విడుదల చేసినట్లు కియా ఇండియా హెడ్ హర్దీప్ సింగ్ బ్రార్ వెల్లడించారు. దేశీయ మార్కెట్లో ఎంపీవీ, ఎస్‌యూవీ 7 సీట్ల విభాగాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ కొత్త మోడల్‌ను తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. ప్రీమియం ఫీచర్లు, మూడు వరుసల్లో సీటింగ్ సహా మరికొన్ని ప్రత్యేకమైన ఫీచర్లతో కారెన్స్ క్లావిసను రూపొందించినట్లు ఆయన తెలిపారు. మాన్యువల్, ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్స్‌తో పెట్రోల్, డీజిల్ వేరియంట్లలో ఈ కారు అందుబాటులో ఉండనుంది. ఈ కారు బుకింగ్స్‌ను కియా ఇప్పటికే ప్రారంభించగా ధరను మాత్రం నెలాఖరులో ప్రకటించనుంది. కారెన్స్ విడుదల చేసిన మూడేళ్లలోనే 2 లక్షల యూనిట్లను విక్రయించినట్లు కియా ఇండియా ఎండీ, సీఈఓ గ్వాంగు లీ తెలిపారు.

# పెట్రోల్, డీజిల్ సరఫరాపై క్లారిటీ ఇచ్చిన ఇండియన్ ఆయిల్!


ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, అనవసరమైన భయాందోళనలకు గురికాకుండా ఉండాలని ప్రజలను కోరింది. అలా చేయడం వల్ల కంపెనీ సజావుగా సరఫరా కార్యకలాపాలను నిర్వహించడానికి, అందరికీ అంతరాయం లేకుండా ఇంధన లభ్యతను నిర్ధారించడంలో సహాయపడుతుందని నొక్కి చెప్పింది. దేశవ్యాప్తంగా ఇంధనం, ఎల్‌పీజీ సరఫరాలు స్థిరంగా ఉన్నాయని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ శుక్రవారం ప్రజలకు తెలిపింది. ఇండియన్ ఆయిల్ దేశవ్యాప్తంగా తగినంత ఇంధన నిల్వలను కలిగి ఉందని, మా సరఫరా లైన్లు సజావుగా పనిచేస్తున్నాయని, భయపడాల్సిన అవసరం లేదని తెలిపింది. ఇంధనం, ఎల్‌పీజీ తమ అన్ని అవుట్‌లెట్లలో తక్షణమే అందుబాటులో ఉన్నాయని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, అనవసరమైన భయాందోళనలకు గురికాకుండా ఉండాలని ప్రజలను కోరింది. అలా చేయడం వల్ల కంపెనీ సజావుగా సరఫరా కార్యకలాపాలను నిర్వహించడానికి, అందరికీ అంతరాయం లేకుండా ఇంధన లభ్యతను నిర్ధారించడంలో సహాయపడుతుందని నొక్కి చెప్పింది. ప్రశాంతంగా ఉండటం, అనవసరమైన రద్దీని నివారించడం ద్వారా మీకు మెరుగ్గా సేవ చేయడంలో మాకు సహాయపడండని తెలిపింది. ఇది మా సరఫరా లైన్లను సజావుగా నడుపుతూనే ఉంటుంది. అందరికీ అంతరాయం లేకుండా ఇంధన ప్రాప్యతను నిర్ధారిస్తుందని తెలిపింది. ఈ మేరకు తన ఖాతాలో ఒక పోస్ట్‌లో పేర్కొంది. రెండు అణ్వాయుధ దేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య, పెట్రోల్ బంకుల వద్ద ప్రజలు ఇంధనం నిల్వ చేసుకోవడానికి పరుగెత్తడంతో పెట్రోల్ బంకుల వద్ద




పొడవైన క్యూలు ఉన్నట్లు సోషల్ మీడియా పోస్టులు, వీడియోలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఈ హెచ్చరిక జారీ చేశారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ అంతటా తొమ్మిది ప్రదేశాలలో ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని సమన్వయంతో క్షిపణి దాడి చేసిన ' ఆపరేషన్ సిందూర్ ' ద్వారా ఈ భయాందోళనలు చెలరేగాయి. పానిక్ బైయింగ్: బుధవారం పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలలో విస్తృతంగా భయాందోళనలు నెలకొన్నట్లు నివేదించింది. ఇక్కడ నివాసితులు ఇంధనం, అవసరమైన సామాగ్రిని నిల్వ చేసుకోవడానికి పరుగెత్తారు. స్థానిక పెట్రోల్ పంప్ యజమానిని ఉటంకిస్తూ హిందూస్తాన్ టైమ్స్ నివేదిక ప్రకారం, పెరుగుతున్న ప్రజల ఆందోళన మధ్య ఇంధన అమ్మకాలు మూడు రెట్లు పెరిగాయి.

# మార్కెట్లలో ఉద్రిక్తతల భయాలు

భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు స్టాక్ మార్కెట్లలో ఆందోళన ను రేకిత్తించాయి. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు బదులుగా పాక్ భారత్‌లోని సరిహ ద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు పాల్పడు తోందనే రిపోర్టులు మార్కెట్ల్లలో ప్రతికూలతను పెంచాయి. మరోవైపు భారత సైన్యం దాడుల్లో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమై నట్లు రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ పరిణామాలు దలాల్ స్ట్రీట్‌లో అమ్మకాల ఒత్తిడిని పెంచాయి. ముఖ్యంగా చివరి గంటలో అమ్మకాల వెల్లువ చోటు చేసుకోవడంతో గురువారం బిఎస్ ఇ సెన్సెక్స్ 411.97 పాయింట్లు లేదా 0.51 శాతం పతనమై 80,334.81కి పడిపోయింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 140.60 పాయింట్లు లేదా 0.58 శాతం నష్టంతో 24,273.80 వద్ద ముగిసింది. నిఫ్టీలో మిడ్‌క్యాప్ 100 సూచీ 1.95 శాతం, స్మాల్‌క్యాప్ 1.43 శాతం చొప్పున పతనమ య్యాయి. నిఫ్టీలో ఐటి, మీడియా రంగాలు మిగితా అన్నీ ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. ఆటో, ఎనర్జీ, ఎఫ్‌ఎంసిజి, రియాల్టీ, లోహ, ఫార్మా, ఆయిల్ అండ్‌గ్యాస్ తదితర రంగాలు 1 శాతం పైగా నష్టపోయాయి. సెన్సెక్స్30లో 26 సూచీలు నేల చూపులు చూశాయి. యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సిఎల్ టెక్, కొటాక్ మహీంద్రా బ్యాంక్, టైటన్ షేర్లు స్వల్పంగా పెరిగాయి. ఎటర్నల్ (జొమాటో) 3.97 శాతం, ఎంఅండ్‌ఎం 3.36 శాతం, బజాజ్ ఫిన్ 2.19 శాతం, మారుతి సుజుకి 2.04 శాతం, టాటా స్టీల్ 2.19 శాతం చొప్పున అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. భారత వైమానిక దాడుల దెబ్బకు పాకిస్థాన్ మార్కెట్లు కుప్పకూలాయి. బుధవారం సెషన్‌లో నూ భారీ నష్టాలు చవి చూసిన కెఎస్‌ఇ-30 సూ చీ గురువారం మరో 7.2 శాతం పతనమయ్యిం ది.



కరాచీ సమీపంలో భారత సైనిక బలగాలు విరుచుకుపడ్డాయన్న సమాచారం వ్యాపించడం తో అరగంట పాటు ట్రేడింగ్‌ను నిలిపివేశారు.

# ఐపీఎల్‌కు వారం రోజులు బ్రేక్..
# త్వరలోనే కొత్త షెడ్యూల్ ప్రకటన!

## స్పోర్ట్స్

భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల ప్రభావం ఐపీఎల్ 18వ సీజన్‌పై పడింది. ఆటగాళ్ల భద్రత దృష్ట్యా గురువారం ధర్మశాలలో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ అర్థాంతరంగా ఆపేసిన బీసీసీఐ.. మెగా టోర్నీని నిరవధికంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే. అయితే.. శుక్రవారం మధ్యాహ్నం మరో ప్రకటనలో వారం రోజుల పాటు ఐపీఎల్ మ్యాచ్‌లకు బ్రేక్ ఇస్తున్నట్టు బీసీసీఐ వివరించింది. అనంతరం పరిస్థితులను బట్టి.. ప్రభుత్వ ఆదేశాలను బట్టి లీగ్ కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటామని ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ వెల్లడించాడు. ధర్మశాలలో పంజాబ్, ఢిల్లీ మ్యాచ్‌ను రద్దు చేసిన బీసీసీఐ ఆటగాళ్ల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఐపీఎల్‌ను వారం పాటు వాయిదా వేసింది. అప్పటికీ సాధారణ పరిస్థితులు నెలకొనకుంటే ఫ్రాంఛైజీ యజమానులతో మాట్లాడి టోర్నీ నిర్వహణపై ఓ నిర్ణయానికి రానుంది బీసీసీఐ. ప్రస్తుతానికైతే ఐపీఎల్ 18వ సీజన్‌ను వారం రోజులకు వాయిదా వేశాం. బీసీసీఐ, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్, ఐపీఎల్ జట్ల యజమానులతో మాట్లాడాకే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఆ తర్వాత మిగతా 16 మ్యాచ్‌ల షెడ్యూల్‌పై త్వరలోనే ప్రకటన వెలువరిస్తాం. ఫ్రాంఛైజీ యజమానులు, బ్రాడ్‌క్యాస్టింగ్, స్పాన్సర్‌షిప్ సంస్థలతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటాం. మాకు భారత సైన్యంపై పూర్తి విశ్వాసం ఉంది. అయితే.. అందరి భద్రతను దృష్టిలో పెట్టుకొని ఐపీఎల్ మ్యాచ్‌లను వారానికి వాయిదా వేశాం అని బీసీసీఐ అధికారి ఒకరు వివరించారు.




**ఎలాంటి ఆదేశాలు రాలేదు**

ఐపీఎల్ వాయిదా గురించి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని ఛైర్మన్ అరుణ్ ధుమాల్ చెప్పాడు. 'ఆపరేషన్ సిందూర్ తర్వాత దేశ సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులను గమనిస్తున్నాం. పరిస్థితులు కాస్త ఉద్రిక్తంగానే ఉన్నాయి. కానీ ఇప్పటివరకూ మాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. అయితే.. ఆటగాళ్లు, సహాయక సిబ్బందిని తరలించడం కష్టమైన పని. అందుకే.. ఐపీఎల్ ఫ్రాంఛైజీలు, మీడియా, బ్రాడ్‌కాస్టింగ్ సంస్థలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకుంటాం' అని అరుణ్ వెల్లడించాడు.

## శ్రీలంకను చిత్తు చేసిన సౌతాఫ్రికా



సొంతగడ్డపై జరుగుతున్న మహిళల ముక్కోణపు వన్డే సిరీస్‌లో శ్రీలంకకు మరో పరాభావం ఎదురైంది. శుక్రవారం కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో 76 పరుగుల తేడాతో శ్రీలంక ఓటమి పాలైంది. ఆఖరి లీగ్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 9 వికెట్ల నష్టానికి 315 పరుగుల భారీ స్కోర్ చేసింది. సౌతాఫ్రికా బ్యాటర్లలో అన్నేరీ డెర్క్సెన్(104) అద్భుతమైన సెంచరీతో చెలరేగగా.. క్లోయ్ ట్రయాన్(74), లారా వోల్వార్డ్(33), బ్రిట్స్(38), నాడిన్ డి క్లెర్క్(32) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. లంక బౌలర్లలో దేవ్మీ విహంగా ఐదు వికెట్లు పడగొట్టగా.. ఆతపట్టు, మనుడి నానాయక్కర తలా వికెట్ సాధించారు. అనంతరం 316 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక 42.5 ఓవర్లలో 239 పరుగులకు ఆలౌటైంది. లంక బ్యాటర్లలో చామరి ఆతపట్టు(52) టాప్ స్కోరర్‌గా నిలవగా.. అనుష్క సంజీవని(43), హర్షితా సమరవిక్రమ(33), పెరీరా(30) రాణించారు. సఫారీ బౌలర్లలో క్లోయ్ ట్రయాన్ ఐదు వికెట్లతో చెలరేగింది. అందులో ఓ హ్యాట్రిక్ కూడా ఉంది. ఆమెతో పాటు ఖాఖా రెండు, శేష్నీ నాయుడు, స్మిత్ తలా వికెట్ సాధించారు. ఇక మే 11(ఆదివారం) జరగనున్న ఫైనల్ పోరులో భారత్-శ్రీలంక జట్లు తలపడనున్నాయి.


### శ్రీకాంత్‌కు షాక్.. సెమీఫైనల్లో యువ షట్లర్లు

తైపీ ఓపెన్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత యువషట్లర్లు అదరగొట్టారు. ఆయుష్ శెట్టి ఉన్నాతి హుడాలు తమ తమ విభాగాల్లో అద్భుత విజయంతో సెమీఫైనల్‌కు దూసుకెళ్లారు. తద్వారా పతకానికి అడుగు దూరంలో నిలిచారిద్దరు. 20 ఏళ్ల ఆయుష్ సంచలన ఆటతో సీనియర్ ఆటగాడు కిడాంబి శ్రీకాంత్‌కు చెక్ పెట్టడం గమనార్హం. శుక్రవారం మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో హుంగ్ యీ టింగ్ కడదాకా పోరాడినా ఉన్నాతి ధాటికి చేతులెత్తేసింది. తొలి రౌండ్ నుంచి దూకుడుగా ఆడుతున్న ఉన్నాతి క్వార్టర్స్‌లోనూ చెలరేగింది. స్థానిక క్రీడాకారిణి అయిన హుంగ్‌కు ముచ్చెమటలు పట్టించింది. 52 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన పోరులో భారత షట్లర్ 21-8, 19-21, 21-19తో జయభేరి మోగించింది. తదుపరి రౌండ్‌లో ఈ 17 ఏళ్ల సంచలనం జపాన్‌కు చెందిన తొమొకా మియజకిని ఢీ కొట్టనుంది.




**శ్రీకాంత్‌కు ఝలక్**

పురుషుల సింగిల్స్‌లో 20 ఏళ్ల ఆయుశ్ అద్భుతమై చేశాడనాలి. అతడు ఏకంగా భారత సీనియర్ ఆటగాడు కిడాంబి శ్రీకాంత్‌ను ఇంటికి పంపాడు. తొలి సెట్ నుంచే శ్రీకాంత్‌పై ఆధిపత్యం చెలాయించిన ఆయుష్.. 21-16, 15-21, 21-17తో మ్యాచ్ గెలుచుకున్నాడు. సెమీస్‌లో ఈ యంగ్‌స్టర్‌కు కఠిన సవాల్ ఎదురుకానుంది. చౌ థియెన్ చెన్(చైనీస్ తైపీ), మోహ్ జకీ ఉబైదిల్లాహ్(ఇండోనేషియా) మ్యాచ్ విజేతతో అతడు తలపడనున్నాడు.



## రౌడీ హీరో బర్త్ డే స్పెషల్.. వీడి14 ఫస్ట్ లుక్ రిలీజ్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ నేడు తన 36న పుట్టినరోజుని జరుపుకుంటున్నారు. ఇక విజయ్ బర్త్‌డే కానుకగా ఆయన నటిస్తున్న సినిమాల్లో నుంచి అప్‌డేట్స్ వస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కింగ్‌డమ్ నుంచి కొత్త పోస్టర్ విడుదల కాగా.. తాజాగా తన నెక్స్ట్ ప్రాజెక్ట్ వీడి14కి సంబంధించి బర్త్‌డే విషెస్ తెలుపుతూ కొత్త పోస్టర్‌ను పంచుకుంది చిత్రయూనిట్. అయితే ఈ పోస్టర్‌లో విజయ్ ముఖాన్ని చూపించలేదు. ఒక దేవుడి విగ్రహం ముందు విజయ్ ధ్యానం చేస్తున్నట్లుగా ఉంది. కేవలం వీపు భాగాన్ని మాత్రమే చూపించారు. ఈ పోస్టర్‌లో విజయ్ కండల తిరిగిన శరీరంతో ఆకట్టుకుంటున్నాడు. దీంతో ఈ పోస్టర్ క్షణాల్లో వైరల్ అవ్వగా, అభిమానులు సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. శ్యామ్ సింగరాయ్ దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించబోతుంది. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో 1854 – 1878 మధ్య కాలంలో జరిగే ఆసక్తికర కథాంశంతో రూపొందనుంది. దీంట్లో విజయ్ ఓ యోధుడి పాత్రలో కనిపించనున్నట్లు చిత్ర వర్గాలు ఇప్పటికే ప్రకటించాయి. ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించబోతున్నట్లు సమాచారం.

### నాని-సుజీత్ మూవీకి లైన్ క్లియర్..

## టైటిల్ కూడా ఫిక్స్ అయినట్టేనా?



నేచురల్ స్టార్ నాని వరుస సక్సెస్‌లతో దూసుకుపోతున్నాడు. ఆయన నిర్మాతగా వ్యవహరించిన కోర్టు చిత్రం మంచి విజయం సాధించింది. ఇక నటుడిగా హిట్ 3తో పెద్ద సక్సెస్ సాధించాడు. ఇక ఇప్పుడు ది ప్యారడైజ్ అనే చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీతోను పెద్ద హిట్ కొడతాడని భావిస్తున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ పై అభిమానులు భారీ అంచనాలు అయితే ఉన్నాయి. రియలిస్టిక్ డ్రామాగా ఈ మూవీతో సరికొత్త చరిత్ర సృష్టిస్తాడని అంటున్నారు. అయితే లైనప్ చాల పెద్దగానే ఉన్నట్టు తెలుస్తుంది. నానికి చాలా కాలం క్రితమే సుజీత్ దర్శకత్వంలో ఓ సినిమా చేయాల్సి ఉంది. అయితే సుజీత్.. పవన్ కళ్యాణ్‌తో ఓజీ చేస్తుండగా , ఈ ప్రాజెక్ట్ చాన్నాళ్లుగా పెండింగ్‌లో ఉంది. రాజకీయాల్లో పవన్ బిజీగా ఉండటంతో మధ్యలో షూటింగ్ నిలిచినా, రీసెంట్ గా ఆయన డేట్స్ ఇచ్చి మరల సెట్స్ పైకి వచ్చారు. ఓజీ వచ్చే ఆగస్టు-సెప్టెంబర్ లో విడుదల కానుందని తెలుస్తుంది. ఆ తర్వాత సుజీత్ పూర్తి స్థాయిలో నాని ప్రాజెక్ట్ పై ఫోకస్ చేయనున్నాడు. దసరా తర్వాత ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభమవు తాయని, వచ్చే ఏడాది ప్రారంభంలో షూటింగ్ మొదలవుతుందని టాక్ వినిపిస్తోంది. నాని రీసెంట్‌గా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ సినిమా 2027లో రిలీజ్ అవుతుందని చెప్పడం మనం చూశాం. ఈ ప్రాజెక్ట్ కు బ్లడీ రోమియో అనే టైటిల్ ను ఫిక్స్ చేశారని ఇప్పటికే ఫిల్మ్ నగర్ లో గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తారని సమాచారం. ఇక ఇదిలా ఉంటే నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వం వహించిన హిట్ సినిమాతో ఇప్పటికే రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టారు నాని. ఇప్పుడు ప్యారడైజ్ మూవీ సెట్స్ లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా భారీ హిట్ అవుతుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.




## 'కింగ్డమ్'కి పోటీగా మనోజ్ మినీ మల్టీస్టారర్

కొన్నిరోజుల క్రితం మంచు ఫ్యామిలీలో గొడవలు జరిగాయి. ప్రస్తుతం అంతా సైలెంట్ గా ఉన్నారు. ?అయితే వివాదం నడుస్తున్న టైంలో కన్నప్ప గురించి మనోజ్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తన సినిమాకు భయపడే విష్ణు 'కన్నప్ప' వాయిదా వేశాడని చెప్పుకొచ్చాడు. అసలు విషయానికొస్తే.. ఏప్రిల్ 25న వస్తుందనుకున్న కన్నప్ప సినిమాని జూన్ 27కి వాయిదా వేశారు. ఇదే టైంలో మంచు మనోజ్ 'భైరవం' కూడా చాలారోజులుగా వాయిదా పడుతూ వస్తోంది. లెక్క ప్రకారం గత డిసెంబరులోనే రిలీజ్ ప్లాన్ చేశారు. మరి ఓటీటీ డీల్ కుదరకపోవడమే, మరేదైనా కారణాలు తెలియదు గానీ రిలీజ్ లేటు చేస్తూ వచ్చారు. ఫైనల్ గా ఇప్పుడు కొత్త విడుదల తేదీని ప్రకటించారు. మే 30న థియేటర్లలోకి వస్తామని పోస్టర్ రిలీజ్ చేశారు. అంటే మనోజ్ ఆశపడ్డట్లు ఈసారి అన్న విష్ణు 'కన్నప్ప'తో పోటీ పెట్టుకోలేదు. అదే టైంలో విజయ్ దేవరకొండ 'కింగ్డమ్'కి పోటీగా బరిలో నిలిచారు. మంచు మనోజ్, బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ మినీ మల్టీస్టారర్ కి విజయ్ కనకమేడల దర్శకుడు.

## భారత్-పాక్ మధ్య ఉద్రిక్తత.. అప్రమత్తంగా ఉండాలని రాజమౌళి విజ్ఞప్తి



భారత్ – పాకిస్తాన్ దేశల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో, ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, భారత సైన్యానికి తన మద్దతును తెలియజేస్తూ దేశ ప్రజలకు ఒక ముఖ్యమైన సందేశాన్నిచ్చారు. దేశాన్ని ఉగ్రవాదం నుండి కాపాడుతున్న సాయుధ బలగాలను ఆయన ప్రశంసించారు. ఈ సున్నితమైన సమయంలో ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. "మన దేశాన్ని ఉగ్రవాదం నుండి కాపాడుతున్న ధైర్యవంతులైన మన భారతీయ సాయుధ బలగాలకు వందనం. వారి ధైర్యం స్ఫూర్తితో, శాంతి మరియు ఐక్యతతో కూడిన భవిష్యత్తును నిర్మించడానికి మనం ఒక దేశంగా కలిసి నిలబడదాం. మీరు భారత సైన్యం యొక్క కదలికలను చూసినట్లయితే, వారి ఫోటోలను లేదా వీడియోలను తీయవద్దు. వాటిని షేర్ చేయవద్దు. ఇలా చేయడం వలన మీరు శత్రువుకు సహాయం చేస్తున్న ప్రమాదం ఉంది. ధృవీకరించని వార్తలు లేదా పుకార్లను ఫార్వర్డ్ చేయడం ఆపండి. మీరు శబ్దం సృష్టించాలని శత్రువు కోరుకుంటున్నాడు. ప్రశాంతంగా, అప్రమత్తంగా, సానుకూలంగా ఉండండి. విజయం మనదే, అని రాజమైళి రాసుకోచ్చాడు. సినిమాల విషయానికొస్తే, రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుతో కలిసి 'ఎస్ఎస్ఎంబీ29 అనే ప్రాజెక్ట్ చేస్తున్నాడు. ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. రచయిత విజయేంద్ర ప్రసాద్ కథను అందిస్తున్నాడు.



## థగ్ లైఫ్' ఈవెంట్ వాయిదా.. ఇది వేడుకల సమయం కాదు

కమల్ హాసన్ హీరోగా ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తున్న చిత్రం 'థగ్ లైఫ్'. మే 16న ఈ సినిమా ఆడియో వేడుక చెన్నైలో జరగాల్సి ఉంది. అయితే, భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు కమల్ హాసన్ ప్రకటించారు. ఇలాంటి సమయంలో భారత పౌరలకు ఇబ్బంది కలిగించడం ఎంతమాత్రం కరెక్ట్ కాదని తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. 'ఆర్ట్ కెన్ వెయిట్.. ఇండియా కమ్స్ ఫస్ట్' అనే శీర్షికతో కమల్ హాసన్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'మన దేశ సరిహద్దులో జరుగుతున్న పరిణామాలు, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, మే 16న జరగాల్సిన 'థగ్ లైఫ్' ఆడియో విడుదలను వాయిదా వేస్తున్నాం. తిరిగి షెడ్యూల్ వివరాలను తెలుపుతాము. మన సైనికులు మన మాతృభూమి రక్షణలో అచంచలమైన ధైర్యంతో ముందు వరుసలో ఉండి పోరాటం చేస్తున్నారు. ఇది నిశ్శబ్ద సంఘీభావం కోసం నిర్ణయం తీసుకున్నాం. వేడుకలకు ఇదీ సరైన సమయం కాదని నేను నమ్ముతున్నాను. కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తాం' అని ఆయన పంచుకున్నారు. 'నాయగన్' (1987) వంటి హిట్ మూవీ తర్వాత 38 సంవత్సరాలకు మళ్లీ కమల్ హాసన్- మణిరత్నం కాంబినేషన్‌లో 'థగ్ లైఫ్' సినిమా వస్తుంది. శింబు, త్రిష, అశోక్ సెల్వన్, ఐశ్వర్యా లక్ష్మి, జోజు జార్జ్, అభిరామి, నాజర్ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్, ఆర్. మహేంద్రన్, శివ అనంత్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం జూన్ 5న విడుదల కానుంది. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతదర్శకుడిగా, రవి కె. చంద్రన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com